RNI : APTEL/25/A0108

www.mahinewsindia.com

# మహి న్యూస్

MAHI NEWS

epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 01 సంచిక : 337, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజిలు : 8, వెల రూ. 5, /- ఆదివారం - 15 - మార్చి - 2026

published From : YSR Kadapa. circulated by Kurnool I Anantapuram I Chitoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad and Telangana



విలేకరులు కావలెను

మహి న్యూస్ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898


## ఫలించిన దౌత్యం.. హార్ముజ్ దాటనున్న మరిన్ని భారత ట్యాంకర్లు



భారత నౌకలకు త్వరలోనే సురక్షిత మార్గం లభిస్తుందని ఇరాన్ రాయబారి మహ్మద్ ఫతాలీ శుక్రవారం సూచించారు

ఈ నౌకల భద్రతను కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ నిశితంగా పర్యవేక్షిస్తోంది

## గ్యాస్ కష్టాలు: పనుల్లేక సొంతూళ్లకు వలస కూలీలు



తిరువనంతపురం: దేశాన్ని ఎల్పీజీ కొరత అతలాకుతలం చేస్తోంది. వంట గ్యాస్ దొరక్క వందలాది హోటళ్లు, రెస్టారెంట్లు మూతపడటంతో మరో పెను సంక్షోభం తెరపైకి వచ్చింది. ఉపాధి కోల్పోయిన వేలాది మంది వలస కార్మికులు తమ సొంత రాష్ట్రాలకు తిరుగుపయనం అవుతున్నారు. కేరళలోని హోటల్ రంగం ప్రధానంగా పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కూలీలపైనే ఆధారపడి నడుస్తోంది. ప్రస్తుతం ఆయా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటం, మరోవైపు రంజాన్ పండుగ

## మోదీపై మరోసారి ప్రేమ కురిపించిన ట్రంప్.. త్వరలో భారత్‌కు వస్తానని సందేశం



ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన అభిమానాన్ని చాటుకున్నారు. భారత్, భారత ప్రజల పట్ల తనకున్న ప్రేమను వ్యక్తం చేస్తూ, త్వరలోనే దేశంలో పర్యటించే అవకాశం ఉందని సూచనప్రాయంగా తెలిపారు. ఇండియా టుడే కాన్‌క్లేవ్ 2026 సదస్సులో ట్రంప్ పంపిన ఈ సందేశాన్ని అమెరికాకు చెందిన మితవాద కార్యకర్త,

# గ్రామీణ మహిళలు ఉద్యోగార్థులు కాదు.. ఉద్యోగ సృష్టికర్తలు కావాలి : మంత్రి సీతక్క

భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైంది


ఆదివాసీ కుటుంబం నుంచి ప్రజాసేవలోకి..



హైదరాబాద్: బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాల ఫలితమని మంత్రి సీతక్క అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తెలంగాణ వార్తలు దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన

# బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

- గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడిన సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష
- రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశాం
- రాష్ట్రంలో గ్యాస్ సరఫరాను పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు
- గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు



హైదరాబాద్, : గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడిన సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. అయితే కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో కొంత ఇబ్బంది ఉన్నట్లు వెల్లడించారు. ఇవాళ ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరాను పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 811 ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా

## యుద్ధ ప్రభావం ప్రజలపై పడకుండా మేం చూస్తుంటే, కాంగ్రెస్ భయాందోళనలు సృష్టిస్తోంది: మోదీ తీవ్ర ఆగ్రహం

జాతీయ ప్రయోజనాల విషయంలో ఆ పార్టీ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిరాశతో దుస్తులు చింపుకోవడం తప్ప వారికి మిగిలిందేమీ లేదు


అబద్ధాలు చెప్పి ప్రజలను ఎలా తప్పుదారి పట్టించాలో తెలుసని ఎద్దేవా చేశారు

అసోం ప్రజలు ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీని ఎప్పుడో తరిమి కొట్టారని కితాబిచ్చారు.

ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధానికి సంబంధించి భారతీయుల్లో ఆందోళనలు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంద




## సీఎం రేవంత్ రెడ్డిని ఇఫ్తార్ విందుకు ఆహ్వానించిన మంత్రి అజారుద్దీన్



## గ్యాస్ సరఫరా, వినియోగంపై పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు



గ్యాస్ సిలిండర్ల బుకింగ్ ఇకపై తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారానే

ఇప్పటికే 88 శాతం మంది వినియోగదారులు ఓటీపీ ద్వారా సిలిండర్లు తీసుకుంటున్నారు

ఆసుపత్రులు, హాస్టళ్లు, గృహ అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని పయ్యావుల కేశవ్ తెలిపారు

## ఏపీలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయి



- తాడేపల్లిలో లక్ష్మీపార్వతి మీడియా సమావేశంలో మాట్లాడారు
- కూటమి అధికారంలోకి వచ్చాక మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయి
- హహిళలపై ఎమ్మెల్యేలే అత్యాచారాలు చేస్తున్నారని ఆమె అన్నారు

# మాట ఇచ్చాం.. పనులు చేస్తాం.. గిరిజనులకు పవన్ కల్యాణ్ భరోసా!

### 'గిరిజనులతో మాటామంతి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు

- ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది
- 'డోలి మోత'లతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామం నుంచి మర్పు మొదలు కావాలి
- మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే 460 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాం
- సుమారు 3 వేల గ్రామాలకు తాగు నీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు



అమరావతి: ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పాడేరు నియోజకవర్గం, నందిగరువు గ్రామంలో శనివారం నిర్వహించిన 'గిరిజనులతో మాటామంతి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'డోలి మోత'లతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామం నుంచి మర్పు మొదలు కావాలని, అందుకే ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'సమస్యలు ఏవైనా రాత్రికి రాత్రే పరిష్కారం కావు, కానీ పరిష్కరించాలనే సంకల్పం మాకుంది. ప్రధానమంత్రి నిధులతోనే ఈ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం సాధ్యమైంది. గత ప్రభుత్వంలో ఈ నిధులు ఏమయ్యాయో మీరు నాయకులను నిలదీయాలి. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే 460 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాం, పార్టీలతో సంబంధం లేకుండా నిధులు కేటాయిస్తున్నాం. నాయకులకు ఈ ప్రాంతాలకు రావాలంటేనే భయం, కానీ నేను ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని కాబట్టి

## అప్పర్ కృష్ణా ప్రాజెక్టు ఏపీపై పోరుకు కర్ణాటక వ్యూహం



- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేవనెత్తుతున్న అభ్యంతరాలను బలంగా ఎదుర్కొనేందుకు కర్ణాటక సిద్ధమైంది
- మార్చి 17న ఢిల్లీలో రాష్ట్ర ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు జలవనరుల శాఖ మంత్రి డీకే శివకుమార్ ప్రకటించారు
- శనివారం బాగల్‌కోట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.
- "ట్రిబ్యునల్ ఆదేశాల మేరకే మాకు కేటాయించిన నీటి వాటాను వినియోగించు కోవడానికి ప్రాజెక్టు పనులు చేస్తున్నాం

## అమరావతి గ్రామాల్లో సౌకర్యాలపై మంత్రి నారాయణ కీలక ప్రకటన



రాజధాని గ్రామాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు

గ్రామస్థుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి

ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో సుమారు 30,000 మంది కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారు

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక



# ఫలించిన దౌత్యం..
## హార్ముజ్ దాటనున్న మరిన్ని భారత ట్యాంకర్లు

ఢిల్లీ: మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నడుమ హార్ముజ్ జలసంధిలో భారత నౌకలకు మార్గం సుగమమైంది. ఇప్పటికే రెండు ఎల్పీజీ నౌకలు ఈ ప్రాంతాన్ని సురక్షితంగా దాటిన నేపథ్యంలో, మరిన్ని భారత ట్యాంకర్లు ఈ కీలక జలమార్గాన్ని దాటేందుకు సిద్ధంగా ఉన్నాయని విశ్వసనీయ వర్గాలు శనివారం తెలిపాయి. భారత నౌకలకు సురక్షిత మార్గాన్ని కల్పిస్తామని ఇరాన్ హామీ ఇవ్వడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ మధ్య జరిగిన ఉన్నత స్థాయి చర్చల ఫలితంగా రవాణాకు మార్గం సుగమమైంది. ప్రభుత్వ రంగ సంస్థ షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెందిన 'శివాలిక్', 'నందా దేవి' అనే రెండు చమురు ట్యాంకర్లు ఇప్పటికే భారత్‌కు బయల్దేరాయి. మరో రెండు రోజుల్లో ఇవి ముంబై లేదా కాండ్లా పోర్టుకు చేరుకునే అవకాశం ఉంది. 'శివాలిక్' నౌకకు భారత నౌకాదళం భద్రత కల్పిస్తోంది. 'నందా దేవి' నౌక 46,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీతో వస్తోంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీఎస్) మార్చి 12 నాటి సమాచారం ప్రకారం, పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో మొత్తం 28 భారత నౌకలు ఉన్నాయి. వీటిలో 778 మంది భారత సిబ్బంది ఉన్నారు. ఈ నౌకల్లో సుమారు 2.15 లక్షల టన్నుల ఎల్ఎన్‌జీ, 4.15 లక్షల టన్నుల ఎల్పీజీ, 17.5 లక్షల టన్నుల ముడి చమురు ఉంది. ఈ నౌకల భద్రతను కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ నిశితంగా పర్యవేక్షిస్తోంది. ప్రపంచంలోని చమురు, గ్యాస్ ఎగుమతుల్లో 20 శాతం హార్ముజ్ జలసంధి గుండానే జరుగుతాయి. ఈ నేపథ్యంలో ఇక్కడి ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం చూపుతాయి. భారత నౌకలకు త్వరలోనే సురక్షిత మార్గం లభిస్తుందని ఇరాన్ రాయబారి మహ్మద్ ఫతాలీ శుక్రవారం సూచించిన సంగతి తెలిసిందే.

## గ్యాస్ కష్టాలు: పనుల్లేక సొంతూళ్లకు వలస కూలీలు

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం ఆయా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటం, మరోవైపు రంజాన్ పండుగ దగ్గరపడుతుండటంతో వీరంతా ముందస్తుగానే ఇళ్లకు తరలి వెళుతున్నారు. సాధారణంగా ఎన్నికల సమయానికి వారం ముందు వెళ్లే వీరు, ఇప్పుడు గ్యాస్ కొరత వల్ల హోటళ్లు మూతపడటంతో పనులు లేక ముందుగానే సొంతూళ్లకు తరలివెళ్లిపోతున్నారు. 'ఎల్పీజీ సంక్షోభం మధ్య చిన్న తరహా హోటల్ యజమానులు తమ సిబ్బందిని కాపాడుకోలేకపోతున్నారు. ఒక్కసారి వీరు తమ గ్రామాలకు వెళ్తే మళ్లీ రెండు మూడు నెలల వరకు తిరిగి రారు. ఇది కేరళలోని అన్ని రంగాలపై ప్రభావం చూపుతుంది' అని కేరళ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి. జయపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. కేరళలోని వలస కార్మికులలో సుమారు 50 శాతం మంది ఎన్నికలు జరగబోయే బెంగాల్, అస్సాం ప్రాంతాల వారేనని గణాంకాలు చెబుతున్నాయి. కొందరు యజమానులు గ్యాస్‌కు బదులు ఇతర ఇంధనాలను వాడుతూ పనివారిని ఆపే ప్రయత్నం చేస్తున్నా, పరిస్థితులు ఆశాజనకంగా లేవు. తిరువనంతపురంలోని ప్రముఖ మాల్స్‌కు సిబ్బందిని సరఫరా చేసే ఏజెన్సీల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. గతంలో 25 మంది పనిచేసే చోట ఇప్పుడు కేవలం ఐదుగురు మాత్రమే మిగిలారు. ప్రస్తుతానికి స్థానిక మహిళలతో పనులు కానిస్తున్నా, వలస కూలీలు లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. గ్యాస్ సమస్య త్వరగా పరిష్కారం అయితేనే కేరళ ఆతిథ్య రంగం తిరిగి కోలుకునే అవకాశం ఉంది.

## మోదీపై మరోసారి ప్రేమ కురిపించిన ట్రంప్..
## త్వరలో భారత్‌కు వస్తానని సందేశం

మొదటి పేజీ తరువాయి

ఇండియా టుడే కాన్‌క్లేవ్ 2026 సదస్సులో ట్రంప్ పంపిన ఈ సందేశాన్ని అమెరికాకు చెందిన మితవాద కార్యకర్త, ట్రంప్ విధేయురాలు లారా లూమర్ చదివి వినిపించారు. ఈ సదస్సులో పాల్గొన్న లారా లూమర్, తాను వేదికపైకి రావడానికి సుమారు గంట ముందు అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడానని సభికులకు తెలిపారు. ఈ సందర్భంగా ట్రంప్ చెప్పిన మాటలను ఆమె యథాతథంగా వివరించారు. "నాకు ఇండియా అంటే చాలా ఇష్టం. నేను మోదీని ఎంతగానో ఇష్టపడతానని దయచేసి వారికి తెలియజేయండి. ప్రధాని మోదీ ఒక అద్భుతమైన నాయకుడు, నా మంచి స్నేహితుడు. త్వరలోనే మరో పర్యటన కోసం నేను కచ్చితంగా భారత్‌కు వస్తానని భారత ప్రజలకు చెప్పండి" అని ట్రంప్ తనతో అన్నట్లు లూమర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ సంబంధాలు, ప్రపంచ రాజకీయాలపై చర్చ జరుగుతున్న ఈ సదస్సులో లూమర్ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షించాయి. ట్రంప్, మోదీ మధ్య ఉన్న బలమైన స్నేహబంధాన్ని ఈ సందేశం మరోసారి స్పష్టం చేసింది. గతంలో అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోదీ మధ్య ఉన్న స్నేహం ప్రపంచవ్యాప్తంగా పలుమార్లు చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ముఖ్యంగా 2020లో ట్రంప్ భారత పర్యటన సందర్భంగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో లక్షలాది మంది ప్రజల మధ్య నిర్వహించిన 'నమస్తే ట్రంప్' కార్యక్రమం వారిద్దరి మధ్య ఉన్న వ్యక్తిగత బంధానికి నిదర్శనంగా నిలిచింది. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, రక్షణ, వ్యూహాత్మక భాగస్వామ్యం వంటి రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకుంటూ ఇరువురు నేతలు పలు సందర్భాల్లో ఒకరిపై ఒకరు ప్రశంసలు కురిపించుకున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని ఇఫ్తార్ విందుకు ఆహ్వానించిన మంత్రి అజారుద్దీన్

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఇఫ్తార్ విందుకు ఆహ్వానించారు. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో మార్చి 15వ తేదీన ఈ విందును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని కలిసి ఆయన వ్యక్తిగతంగా ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ స్పందిస్తూ, "గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఈ పవిత్ర రంజాన్ మాసంలో మార్చి 15న జరిగే ఇఫ్తార్ విందుకు ఆహ్వానించాను. ఈ పవిత్ర సమయం అందరిలో శాంతి, కృతజ్ఞత, ఐక్యతను తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను," అని పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తారు. సూర్యాస్తమయం తర్వాత ఉపవాసాన్ని విరమించే ప్రక్రియనే ఇఫ్తార్ అంటారు. ఈ మాసంలో నాయకులు, ప్రముఖులు మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగానే మంత్రి అజారుద్దీన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

## యుద్ధ ప్రభావం ప్రజలపై పడకుండా మేం చూస్తుంటే, కాంగ్రెస్ భయాందోళనలు సృష్టిస్తోంది: మోదీ తీవ్ర ఆగ్రహం

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ప్రభావం మనపై ఉందని, ఒక విధంగా యుద్ధం లాంటి పరిస్థితి కనిపిస్తోందని, ఇలాంటి తరుణంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా కేంద్ర ప్రభుత్వం సమర్థవంతంగా ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ దేశంలో, ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. అసోంలోని సిల్చార్‌లో ప్రధానమంత్రి పర్యటించారు. ఇక్కడ నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధానికి సంబంధించి భారతీయుల్లో ఆందోళనలు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. జాతీయ ప్రయోజనాల విషయంలో ఆ పార్టీ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో భయాందోళనలు సృష్టించి తనను వేధించాలని చూస్తున్నారని అన్నారు. మనదేశ అభివృద్ధిని జీర్ణించుకోలేని శక్తుల చేతుల్లో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారుతోందని ఆరోపించారు. అసోం ప్రజలు ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీని ఎప్పుడో తరిమి కొట్టారని కితాబిచ్చారు. రానున్న ప్రతి ఎన్నికల్లో ప్రతి రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతుందని అన్నారు. అసోం పట్ల లేదా దేశం పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కానీ మోదీని ఎలా విమర్శించాలో, అబద్ధాలు చెప్పి ప్రజలను ఎలా తప్పుదారి పట్టించాలో తెలుసని ఎద్దేవా చేశారు. కొద్దిరోజుల క్రితం ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సులో యూత్ కాంగ్రెస్ నాయకులు చొక్కాలు విప్పి నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కూడా ప్రధాని స్పందించారు. వారి చర్యను యావత్ దేశం ఖండించిందని అన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ పార్టీ దేశం పైనే దాడికి దిగిందని మండిపడ్డారు. నిరాశతో దుస్తులు చించుకోవడం తప్ప వారికి మిగిలిందేమీ లేదని అన్నారు.

## గ్యాస్ సరఫరా, వినియోగంపై పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్రంలో గ్యాస్ సరఫరా, వినియోగానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్ ఇకపై తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారానే జరగాలని, దీనివల్ల బ్లాక్ మార్కెటింగ్‌ను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే 88 శాతం మంది వినియోగదారులు ఓటీపీ ద్వారా సిలిండర్లు తీసుకుంటున్నారని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ప్రభుత్వం, గ్యాస్ కంపెనీలు కఠిన చర్యలు తీసుకుంటాయని హెచ్చరించారు. గ్యాస్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల గడువు విధించినట్టు తెలిపారు. డబుల్ సిలిండర్ ఉన్న వారికి 32 రోజుల చొప్పున రీఫిల్ బుకింగ్‌పై పరిమితి విధించినట్లు మంత్రి వివరించారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల వల్ల గ్యాస్ సరఫరాలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ... ఆసుపత్రులు, హాస్టళ్లు, గృహ అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని పయ్యావుల కేశవ్ తెలిపారు. దేశీయంగా గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రిఫైనరీలను ఆదేశించిందని, ప్రస్తుతం 10 నుంచి 20 శాతం వరకు ఉత్పత్తి మన దేశంలోనే జరుగుతోందని వెల్లడించారు. హోటల్ అసోసియేషన్లతో కూడా చర్చలు జరుపుతున్నామని, వారు బొగ్గుతో నడిచే తందూరి బట్టీల వంటి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారని చెప్పారు. సోలార్ కుకింగ్ విధానాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, ప్రధాన ఆలయాల్లో ఇప్పటికే స్టీమ్ కుకింగ్ అమలులో ఉందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో గ్యాస్ ధరలు పెరగకుండా ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. సోమవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఆర్‌టీజీఎస్ ద్వారా అన్ని బృందాలతో సమావేశమై గ్యాస్ సరఫరా పరిస్థితిని సమీక్షించనున్నారని వెల్లడించారు. అధిక ధరలు వసూలు చేసే హోటళ్లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# గ్రామీణ మహిళలు ఉద్యోగార్థులు కాదు.. ఉద్యోగ సృష్టికర్తలు కావాలి : మంత్రి సీతక్క

మొదటి పేజీ తరువాయి



తెలంగాణ వార్తలు దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన 'షీ స్పార్క్ 2026 ' కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) శనివారం పాల్గొని ప్రసంగించారు. ఓ జాతీయ మీడియా సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీ ఐఐటీలో జరిగిన కార్యక్రమంలో తన జీవితం, మంత్రిగా తీసుకున్న కీలక నిర్ణయాలపై నిర్వాహకులు అడిగిన పలు ప్రశ్నలకు తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు.

ఆదివాసీ కుటుంబం నుంచి ప్రజాసేవలోకి..

ఈ సందర్భంగా సమాజంలో మార్పు తీసుకురావడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. వివిధ రంగాల్లో ముందుకు సాగుతున్న మహిళా నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన నిర్వాహకులను ఆమె అభినందించారు. వ్యాపారవేత్తలు, పరిశోధకులు, ఐటీ నిపుణులు, రచయితలు, కళాకారులు, పరిపాలనాధికారులు వంటి అనేక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలు ఈ సమావేశంలో పాల్గొనడం ప్రేరణనిచ్చే విషయమని అన్నారు. ఇలాంటి వేదికలు మహిళల నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. తాను రాజకీయ కుటుంబం నుంచి రాలేదని, ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ప్రజాసేవలోకి వచ్చానని మంత్రి గుర్తుచేశారు. ఒకప్పుడు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన తన జీవితం తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం పెరిగి ప్రధాన ప్రవాహంలోకి వచ్చానని తెలిపారు. విద్య ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చని నమ్మి న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదిగా పనిచేశానని, అనంతరం ప్రజల సేవ కోసం ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తన జీవిత ప్రయాణాన్ని 'బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు' అని పేర్కొంటూ, ప్రజాస్వామ్యం ద్వారా సాధించే మార్పు శాశ్వతమని మంత్రి సీతక్క అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, తర్వాత అదే కోర్టులో న్యాయవాదిగా నిలిచిన సందర్భం తన జీవితాన్నిమలుపు తిప్పిందన్నారు. మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు.. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఇది సాధ్యమైందని ఆమె తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ద్వారా రాష్ట్రంలో 46 లక్షలకుపైగా మహిళలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి సామాజిక-ఆర్థిక మార్పుకు దోహదపడుతున్నారని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, చిన్న మధ్యతరహా వ్యాపారాలకు రుణాలు, మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ మహిళలను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి విధానం ద్వారా మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. స్వయం సహాయక సంఘాలు బస్సులు నిర్వహించడం, కమ్యూనిటీ క్యాంటీన్లు నడపడం, వరి కొనుగోలు కేంద్రాలు నిర్వహించడం, పాఠశాల యూనిఫార్మ్‌లు తయారు చేయడం వంటి అనేక రంగాల్లో ముందంజలో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 'ఇందిరా మహిళా శక్తి బజార్'ద్వారా గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను నగర మార్కెట్‌కు నేరుగా విక్రయించే అవకాశాన్ని కల్పించామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు బలపడతాయని, సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క అన్నారు. దేశ అభివృద్ధిలో మహిళలు కేవలం భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకత్వం వహించే స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ... గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల నుంచి వచ్చే మహిళలకు అవకాశాలు కల్పించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఒక చిన్న గ్రామం నుంచి వచ్చిన ఆదివాసీ అమ్మాయి మంత్రి కాగలిగిందని... సంకల్పం, విద్య, ప్రజాస్వామ్యం ఏ జీవితాన్నైనా మార్చగలదని పేర్కొన్నారు. కార్యక్రమం నిర్వహించిన YourStory సంస్థ స్థాపకురాలు శ్రద్ధా శర్మ, నిర్వాహకులను మంత్రి సీతక్క అభినందించారు. మహిళలు అభివృద్ధిలో భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకులుగా నిలిచే భవిష్యత్తును కలిసి నిర్మిద్దామని ఆమె పిలుపునిచ్చారు.

# బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి




రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 811 ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.3 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉండగా, అందులో 11 లక్షలు ఉజ్వల పథకం, 28 లక్షలు దీపం పథకం కింద ఉన్నాయని వెల్లడించారు. అదనంగా 7.5 లక్షల కమర్షియల్ కనెక్షన్లు కూడా ఉన్నాయని వెల్లడించారు. ప్రతి నెల రాష్ట్రంలో 58 లక్షల నుంచి 60 లక్షల వరకు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయని మంత్రి వివరించారు. ఇటీవల కొన్ని రోజులుగా ప్రజల్లో ఆందోళన కారణంగా బుకింగ్స్ రెట్టింపు అవుతున్నాయని తెలిపారు. అయినప్పటికీ గృహ వినియోగ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి సమస్య లేదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ సుమారు 2.5 లక్షల గ్యాస్ సిలిండర్లు సరఫరా జరుగుతున్నాయని తెలిపారు. గత రెండు రోజులుగా కూడా ఎక్కువగా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసినట్లు మంత్రి చెప్పారు. అయితే కమర్షియల్ సిలిండర్ల విషయంలో కొంత కొరత ఉన్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో రోజుకు సుమారు 23 వేల కమర్షియల్ సిలిండర్లు అవసరం ఉండగా ప్రస్తుతం 6,200 మాత్రమే సరఫరా చేయగలుగుతున్నామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కమర్షియల్ సిలిండర్ల సరఫరా 20 శాతం పరిమితిలోనే జరుగుతోందని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సివిల్ సప్లయ్ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్యాస్ సరఫరా సంబంధిత ఫిర్యాదుల కోసం 180042500333 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా సమస్యను త్వరగా పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే లేఖ రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.

## ఏపీలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయి

తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్‌లో మహిళలపై జరుగుతున్న దారుణాలపై వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి మండిపడ్డారు. తాడేపల్లిలో లక్ష్మీపార్వతి మీడియా సమావేశంలో మాట్లాడారు. కూటమి అధికారంలోకి వచ్చాక మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయని చెప్పారు. హహిళలపై ఎమ్మెల్యేలే అత్యాచారాలు చేస్తున్నారని ఆమె అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎలాంటి వ్యక్తిని టీటీడీ ఛైర్మన్‌గా నియమించారో అందరికీ తెలుసని లక్ష్మీపార్వతి విమర్శించారు. వైఎస్సార్‌సీపీ హయాంలోనే మహిళలకు న్యాయం జరిగిందని ఆమె అన్నారు. చంద్రబాబు నాయుడు సిగ్గుమాలిన నాయకుడని ఆమె మండిపడ్డారు. 'రాష్ట్రం అత్యాచారాల ఆంధ్రప్రదేశ్ గా మారిపోయింది. కొందరు ఎమ్మెల్యేలు కూడా మహిళలపై దారుణాలకు పాల్పడటం సిగ్గుచేటు. పాపాలను పంచుకోవటంలో జనసేన కూడా భాగం పంచుకుంటోంది. పోలీసులను పనికిమాలిన వారిగా మార్చేశారు. కిరణ్ రాయల్, అరవ శ్రీధర్, కోనేటి ఆదిమూలం, నసీర్ అహ్మద్, కూన రవికుమార్.. ఇలా చెప్పుకుంటే ఎంతోమంది మహిళలను వేధించారు. దేవుడే లేడన్న చంద్రబాబు సీఎం అయ్యారు. పూజ దీపం దగ్గర సిగరెట్ ముట్టిస్తాడంటూ తన తండ్రి గురించి చెప్పిన పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారు. ఇలాంటి వారి చేతిలో రాష్ట్రం అధోగతి పాలవుతోంది. మహిళలకు అన్యాయం చేసిన వారు ఏమయ్యారో చరిత్ర చూస్తే తెలుస్తుంది. చంద్రబాబు మహిళలను అడ్డం పెట్టుకుని నీచ రాజకీయాలు చేస్తున్నారు. ఇప్పుడు మేకతోలు కప్పుకుని స్తోత్రాలు మాట్లాడవద్దు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడి వీడియోలు బయటకు వస్తే ఏం చర్యలు తీసుకున్నారు? ఒక మహిళ స్వయంగా లేఖ రాసినా చంద్రబాబు ఎందుకు పట్టించుకోలేదు? దేవునితో కూడా ఆటలు ఆడుకోవటం సరికాదు. జగన్ హయాంలో దిశ యాప్, దిశా పీఎస్ లు ఏర్పాటు చేసి మహిళలకు రక్షణ కల్పించారు. ఇలాంటి మేలు చేయటం చంద్రబాబు చరిత్రలో లేదు. ప్రజలు ఎంత అసహ్యించుకుంటున్నారో బయటకు వస్తే తెలుస్తుంది. ఆడపిల్లలను స్కూల్‌కి పంపాలన్నా కూడా ఇప్పుడు పేరెంట్స్ భయపడుతున్నారు.

## మాట ఇచ్చాం.. పనులు చేస్తాం.. గిరిజనులకు పవన్ కల్యాణ్ భరోసా!




మొదటి పేజీ తరువాయి

నాయకులకు ఈ ప్రాంతాలకు రావాలంటేనే భయం, కానీ నేను ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని కాబట్టి ఎవరికీ భయపడను. మీ సమస్యలు తెలుసుకోవడానికి ముందుకు వచ్చానని' ఆయన అన్నారు. నందిగరువు గ్రామస్తుల విన్నపం మేరకు కొత్త పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, 1.6 కిలోమీటర్ల మేర నూతన రోడ్డు నిర్మాణంతో పాటు గ్రామంలో మ్యాజిక్ డ్రైన్లు మంజూరు చేశారు. అలాగే, సుమారు 3 వేల గ్రామాలకు తాగు నీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధికి కీలకమైన జీవో నెంబర్ 3 పునరుద్ధరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## అప్పర్ కృష్ణా ప్రాజెక్టు ఏపీపై పోరుకు కర్ణాటక వ్యూహం



ఢిల్లీ: అప్పర్ కృష్ణా జలాల ప్రాజెక్టు (యూకేపీ) మూడో దశ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేవనెత్తుతున్న అభ్యంతరాలను బలంగా ఎదుర్కొనేందుకు కర్ణాటక సిద్ధమైంది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా, మార్చి 17న ఢిల్లీలో రాష్ట్ర ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, జలవనరుల శాఖ మంత్రి డీకే శివకుమార్ ప్రకటించారు. శనివారం బాగల్‌కోట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అప్పర్ కృష్ణా ప్రాజెక్టు, దానికి సంబంధించిన భూసేకరణను వ్యతిరేకిస్తూ ఏపీ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. దీనిపై కేంద్రం తమ నుంచి వివరణ కోరిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో, ఏపీ వైఖరికి వ్యతిరేకంగా తమ వాదనను ఢిల్లీలో బలంగా వినిపిస్తామని శివకుమార్ స్పష్టం చేశారు. "ట్రైబ్యునల్ ఆదేశాల మేరకే మాకు కేటాయించిన నీటి వాటాను వినియోగించుకోవడానికి ప్రాజెక్టు పనులు చేస్తున్నాం. ఇప్పటికే సుమారు రూ. 26,000 కోట్ల విలువైన పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతానికి ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచే ఆలోచన లేదు. కేవలం మా వాటా నీటిని వాడుకోవడానికే ప్రయత్నిస్తుంటే, దానికి కూడా ఏపీ అభ్యంతరం చెప్పడం సరికాదు'' అని ఆయన అన్నారు. ఇదే సమయంలో, తుంగభద్ర డ్యాం నుంచి కర్ణాటకకు చెందిన సుమారు 30 టీఎంసీల నీరు వృథాగా పోతోందని, ఈ వృథాను అరికట్టేందుకు ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించేందుకు ఏపీ ప్రభుత్వం సహకరించడం లేదని శివకుమార్ ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారంపై చర్చించి, కేంద్రంపై ఒత్తిడి పెంచే వ్యూహాన్ని ఖరారు చేసేందుకు తాను, మంత్రులు హెచ్.కే. పాటిల్, ఎం.బి. పాటిల్, బోసరాజులతో కలిసి మంగళవారం ఢిల్లీకి వెళ్లనున్నట్లు ఆయన వివరించారు. ఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో ఎంపీలతో ఈ సమావేశం జరగనుంది.

## అమరావతి గ్రామాల్లో సౌకర్యాలపై మంత్రి నారాయణ కీలక ప్రకటన

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా రాజధాని గ్రామాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ ప్రకటించారు. అమరావతి పరిధిలోని అనంతవరం, నెక్కల్లు గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్, సీఆర్డీఏ అధికారులతో కలిసి నిర్వహించిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి, మౌలిక సదుపాయాల కల్పనపై స్పష్టమైన హామీ ఇచ్చారు. రాజధాని మాస్టర్ ప్లాన్‌లో భాగంగా గ్రామ కంఠాల బయట ఏ తరహా అత్యాధునిక సౌకర్యాలు ఉంటాయో, గ్రామాల్లో కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేస్తామని మంత్రి వివరించారు. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్టార్మ్ వాటర్ వ్యవస్థ, ఎల్ఈడీ వీధి దీపాలు, నాణ్యమైన సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపడతామని... పనులు ప్రారంభించిన ఆరు నెలల్లోనే పూర్తి చేస్తామని వెల్లడించారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో సుమారు 30,000 మంది కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాజధాని నిర్మాణ గడువులపై కూడా నారాయణ కీలక వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది జూన్ నాటికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారుల నివాస భవనాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే, 2027 జూన్ నాటికి 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లు, 1,500 కిలోమీటర్ల లేఅవుట్ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇక అమరావతికి తలమానికంగా నిలిచే ఐకానిక్ భవనాలు 2028 డిసెంబర్ నాటికి పూర్తవుతాయని వివరించారు. నిన్ననే ఉండవల్లి వద్ద స్టీల్ బ్రిడ్జ్ పనులను పరిశీలించిన మంత్రి, నేడు నేరుగా గ్రామాల్లో పర్యటించి ప్రజలకు భరోసా కల్పించడం విశేషం.

## బండి సంజయ్ పాదయాత్రలో... డ్రోన్ తగిలి తేనెటీగల దాడి

హైదరాబాద్: కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పాదయాత్ర సందర్భంగా తేనెటీగలు దాడి చేశాయి. 'అంజన్న ఆశీర్వాద యాత్ర' పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు చేపట్టిన పాదయాత్రలో బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రామడుగు మండలం కోన్‌రావుపేట సమీపంలో పాదయాత్ర దృశ్యాలను చిత్రీకరించేందుకు పలువురు అభిమానులు డ్రోన్ ఎగురవేశారు. అది పక్కనే ఉన్న చెట్టుకు ఉన్న తేనెతుట్టెకు తగిలింది. దీంతో తేనెటీగలు లేచి, పలువురు కార్యకర్తలపై దాడి చేశాయి. తేనెటీగల దాడితో కార్యకర్తలు భయాందోళనకు గురయ్యారు. తేనెటీగలు నలుగురు కార్యకర్తలపై దాడి చేశాయి. అప్రమత్తమైన బండి సంజయ్, ఆయన సిబ్బంది వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో పాదయాత్రకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. అనంతరం వైద్యులు బండి సంజయ్‌కి రొటీన్ వైద్య పరీక్షలు చేశారు. ఆ తర్వాత పాదయాత్ర తిరిగి ప్రారంభమైంది. ఈ అంజన్న ఆశీర్వాద యాత్ర కరీంనగర్ నుంచి కొండగట్టు వరకు 40 కిలోమీటర్లు కొనసాగుతుంది. ఉదయం ప్రారంభమైన ఈ యాత్ర సాయంత్రానికి చేరుకుంటుంది.

## కీలక రంగాల్లో భాగస్వామిగా తెలంగాణ.. టాంజానియా బృందంతో మంత్రి

హైదరాబాద్: డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందేందుకు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, మహిళా సాధికారత, ఎమర్జింగ్ టెక్నాలజీస్, డిజిటల్ గవర్నెన్స్, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, స్టార్టప్, ఇన్నోవేషన్ ఎకో సిస్టం, కెపాసిటీ బిల్డింగ్, స్కిల్ డెవలప్మెంట్ తదితర కీలక రంగాల్లో టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి కాంప్రెహెన్సివ్ రోడ్డు మ్యాప్ సిద్ధం చేస్తామన్నారు. శనివారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో టాంజానియా మినిస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్, ఐటీ, ఇన్నోవేషన్ ముద్రిక్ రమదాని సోరాగా నేతృత్వంలోని అత్యున్నత స్థాయి బృందం మంత్రి శ్రీధర్ బాబుతో ప్రత్యేకంగా సమావేశమయ్యింది. 'తెలంగాణ - టాంజానియా' మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సామాజిక, ఆర్థిక సమ్మిళిత వృద్ధికి బలమైన పునాదిగా మారిందన్నారు. ఆ దిశగా తెలంగాణ వేసిన అడుగులు ప్రపంచ పటంలో మన రాష్ట్రానికి ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్‌ను క్రియేట్ చేశాయన్నారు. ఇదే స్ఫూర్తితో డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా మారేందుకు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారం, మెంటార్ షిప్, నైపుణ్య మార్పిడి అందిస్తామన్నారు. అక్కడ ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ను ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అందుకు గల సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేసి తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు. 'మీ సేవ' ద్వారా డోర్ స్టెప్ సిటిజన్ సర్వీసెస్ డెలివరీ, 'వీ హబ్' మార్గ నిర్దేశంలో మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, స్టార్టప్ ఎకో సిస్టం బలోపేతం తదితర అంశాల్లో ఒక 'నాలెడ్జ్ పార్ట్నర్'గా వ్యవహరిస్తామన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ పై మార్గనిర్దేశం చేస్తామన్నారు. బ్లూ ఎకానమీ, టూరిజంలో టాంజానియా అవలంభిస్తోన్న బెస్ట్ ప్రాక్టీసెస్ పై అధ్యయనం చేసి... తెలంగాణలోనూ అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. 'డిజిటల్ ఎకానమీగా మారాలన్న మా లక్ష్య సాధనలో తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రాల వ్యూహాత్మక భాగస్వామ్యం ఆవశ్యకం. ఐటీ, హెల్త్ కేర్, మెడికల్ టూరిజం, డిజిటల్ గవర్నెన్స్, స్టార్టప్, ఇన్నోవేషన్ ఎకో సిస్టం, లైఫ్ సైన్సెస్ తదితర రంగాల్లో సాధించిన ప్రగతి, చేపట్టిన సంస్కరణలు మాకు స్ఫూర్తిదాయకం. అందుకే.. తెలంగాణతో కలిసి పని చేసేందుకు త్వరలోనే ఎంవోయూ కుదుర్చుకుంటాం' అని టాంజానియా మంత్రి ముద్రిక్ రమదాని సోరాగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో టాంజానియా కమ్యూనికేషన్, ఐటీ, ఇన్నోవేషన్ మంత్రిత్వ శాఖ ముఖ్య కార్యదర్శి ఫాత్మా ముబ్రూక్ ఖమిస్, జాంజిబార్ ఐసీటీ అథారిటీ సీఈవో శుకూరు అవాద్ సులేమాన్, ప్రెసిడెంట్స్ డెలివరీ బ్యూరో - హెడ్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇన్వెస్ట్ మెంట్స్ జాన్ మహుండి తదితరులు పాల్గొన్నారు.

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com



# విజయులు తనగల పుస్తకాల ఆవిష్కరణ



కర్నూలు మార్చి 14 :సాహితీ స్రవంతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కవి విజయులు తనగల రాసిన రెండు పుస్తకాల ఆవిష్కరణ శనివారం ఉదయం టీజీవి కళాక్షేత్రంలో జరిగింది. సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఆవుల బసప్ప సభాధ్యక్షులుగా వ్యవహరించారు. గులకరాళ్లు కవిత్వాన్ని ప్రముఖ కళాకారులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు క్రిస్టఫర్ ఆవిష్కరించగా పుస్తక సమీక్ష సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు చేశారు. చెకుముకి రాయి కవిత్వాన్ని అధ్యాపకురాలు ప్రతిభ ప్రజ్ఞ ఆవిష్కరించగా పుస్తక సమీక్ష ప్రరవే రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గంధం అరుణ చేశారు. సభలో కవిత్వం గూర్చి సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్, రాయలసీమ ప్రచురణలు గౌరవ సంపాదకులు, రచయిత మారుతి పౌరోహితం , విరసం రాష్ట్ర నాయకులు డాక్టర్ నాగేశ్వర చారి ఎస్ టి యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, సందేశాలు ఇచ్చారు. సభలో వక్తలు మాట్లాడుతూ విజయులు తనగల కవిత్వం సమాజానికి దగ్గరగా ఉందని సమాజ మార్పు కోరుకుంటుందని అన్నారు. సమాజంలోని సమస్యలను కవిత్వంలో వస్తువుగా తీసుకొని రాశారని వివరించారు. కవికి శాస్త్రీయ దృక్పథం సామాజిక చైతన్యం ఉంది అని ఈ కోణంలోనే కవిత ప్రయాణం సాగుతుందని అన్నారు. సభను సాహితీ స్రవంతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల చక్రపాణి యాదవ్ ప్రారంభించారు. సభలో సాహితీ స్రవంతి నాయకులు పార్వతయ్య, ఓంకార్, డాక్టర్ సక్కిరి భాస్కర్, పానుగంటి చంద్రయ్య, అరసం గౌరవ సలహాదారుడు డాక్టర్ హరికిషన్ కవులు చౌశా తదితరులు పాల్గొన్నారు

# వేంపెంట గ్రామంలో బీసీ కాలనీలో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసి, ప్రారంభించిన టిడిపి నాయకులు



ప్రతినిధి పాములపాడు:- పాములపాడు మండలంలోని,వేంపెంట గ్రామం నందలి బీసీ కాలనీలో గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, గ్రామ టిడిపి నాయకుడు & సింగిల్ విండో చైర్మన్ జె.వి.లక్ష్మీకాంతరెడ్డి, టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడ్, యూనిట్ ఇన్చార్జి ఎస్.ఆదిరెడ్డి, తదితర నాయకులతో కలిసి భూమి పూజ చేసి, పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ ఎం.లెనిన్ బాబు, ఎన్.జోసఫ్, బీసీ సెల్ కార్యదర్శి డి.మల్లికార్జున నాయుడు. ఏ.చంద్రశేఖర్ గౌడ్, గంటా.మధు సుధాకర్, చాకలి వెంకటసుబ్బయ్య, ఏ.చంద్ర గౌడ్, ఆర్.మహానంది, డి.స్వామన్న నాయక్, డి.హుస్సేన్, డి.పక్కిరయ్య, టి.కృష్ణ, వడ్డే సుబ్బయ్య, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఈరోజు కర్నూలు నగర శివారులోని నన్నూరు దగ్గర ఉన్నటువంటి బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు మీడియా సమావేశం




నన్నూరు/ కర్నూలు మార్చి 14 : ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ జీ మరియు నీట్ ఒరియంటేషన్ కార్యక్రమం- తల్లిదండ్రులు మరియు విద్యార్థులకు ఆహ్వానం బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ , కర్నూలు , ఫిజిక్స్ వాల్లాహ్ ఏ జీ మరియు నీట్ ఫౌండేషన్ కోర్సులపై ఒరియంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 2 దేశవ్యాప్తంగా నిర్వహించే ప్రతిష్టాత్మక ప్రవేశ పరీక్షలు అయిన జాయింట్ ఎంట్రన్స్ ఎక్సమినేషన్ (జీ ) 2 నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్ ) శె సిద్ధం కావాలి అనే విషయంపై ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించబడుతుంది. ప్రాస్త్రంఎంఅం వాల్లాహ్ యొక్క ప్రధాన అకడమిక్ బృందం నొయిదా నుండి పాల్గొని, 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు బలమైన విద్యా పునాది ఎలా ఏర్పరుచుకోవాలి, సరైన చదువు విధానం, పరీక్షల నమూనా మరియు ఇంజినీరింగ్, మెడికల్ రంగాలలో ఉన్న అవకాశాల గురించి వివరంగా మార్గదర్శనం చేస్తారు. ఈ ఒరియంటేషన్ కార్యక్రమం 2026 మార్చి 15వ తేదీ ఉదయం 10:30 గంటల నుండి డీవీర్ మాన్షన్ లో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనే తల్లిదండ్రులు మరియు విద్యార్థులు డ్రీం బిగ్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ గురించి కూడా తెలుసుకునే అవకాశం పొందుతారు. ముందస్తు నమోదు చేసుకునే వారికి ప్రత్యేక ప్రయోజనాలు కూడా అందుబాటులో ఉంటాయి. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పాఠశాల యాజమాన్యం కోరుతోంది.

# జిల్లా వ్యాప్తంగా "మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ డే "

**మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా**

**"ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా విస్తృత తనిఖీలు.**



కర్నూలు మార్చి 14:అనుమానస్పద కదలికలను పర్యవేక్షించిన పోలీసులు. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపియస్ ఆదేశాల మేరకు ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ ఐపియస్ పర్యవేక్షణలో, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని పోలీసు సబ్ డివిజన్‌లలో శనివారం మెగా కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు.ద డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు , పోలీసు సిబ్బంది మొత్తం 158 మంది పాల్గొన్నారు. విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. వాహనాలను , అనుమానాస్పద వ్యక్తులను తనిఖీలు చేశారు. మొత్తం 600 మంది వ్యక్తులను మరియు 193 వాహనాలను తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని 69 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పత్తికొండ సబ్ డివిజన్ ఆలూరు పియస్ పరిధి లో ఒక బైండ్ ఓవర్ కేసు నమోదు చేశారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక , చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేయించారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పోలీసు అధికారులు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని పోలీసు అధికారులు తెలిపారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య, ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి , సిఐలు, ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్, ఎస్సైలు , ఈగల్ టీం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక్క రూపాయికే రుచికరమైన భోజనం,(అన్నం,పప్పు,కర్రీ) ప్రారంభించారు.

**నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త,సామాజికవేత్త గోళ్ళ రాజేష్**



నంద్యాల ప్రతినిధి. హనుమంతరావు :నంద్యాల పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సంఘమిత్ర బాలుర గృహం పక్కన సలీం నగర్ వెళ్లే దారిలో నాలుగు నెలలుగా ఒక్క రూపాయికే ప్లేట్ పుల్కా,కర్రీ, పప్పు, ఒక్క రూపాయికే కలర్ రైస్,కర్రీ, 1రూపాయికే జొన్న రొట్టె, పప్పు నిరంతరాయంగా కొనసాగుతా ఉన్న నేపథ్యంలో ఈరోజు వినూత్నంగా కేవలం ఒక్క రూపాయికే రుచికరమైన భోజనం ప్రారంభించారు. నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త, సామాజికవేత్త గోళ్ళ రాజేష్. ఎంతో మంది ప్రజలు నంద్యాల జిల్లా లోని ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలకు తమపని కొరకు ఎంతోమంది వస్తూ ఉంటారు అలాంటి సమయంలో వారందరికీ కమ్మని రుచికరమైనటువంటి భోజనం అతి తక్కువ ధరలో అందించాలని అటువంటి సదుద్దేశంతో ఇప్పటికే పుల్కాలు,కలర్ రైస్ జొన్న రొట్టెలు అందిస్తున్న విషయం నంద్యాల నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసిన విషయమే ఈరోజు నుండి కేవలం ఒక్క రూపాయికే రుచికరమైన భోజనం అందించాలని సంకల్పంతో ఒక్క రూపాయికే భోజనం ప్రారంభించారు. ఈ విషయాన్ని నంద్యాల నియోజకవర్గంలోకి తెలియజేయడం చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నాము. ఈ కార్యక్రమాలన్ని సజావుగా ముందుకు వెళ్లడానికి నంద్యాల నియోజకవర్గ పెద్దలు,మా శ్రేయోభిలాషులు,స్నేహితులు,ప్రజలు అందరూ మాకు అన్ని వివరాలు మాకు సహకరిస్తున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము.

# ఆపరేషన్ "వజ్రప్రహార్" లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా "మెగా కార్డన్ డే"



కర్నూలు మార్చి 14:కర్నూల్ 3 వ పట్టణ పోలీస్ స్టేషన్. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ ., ఆదేశముల మేరకు ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ ఐపీఎస్ ., ఐ జి పి పర్యవేక్షణలో, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ డి ఐ ఈ పాటిల్ ఆధ్వర్యములో. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా, జె.బాబు ప్రసాద్, కర్నూల్ టౌన్ డీస్పీ ఆధ్వర్యములో బుధవారపేట, కర్నూల్ టౌన్ లో 14 మార్చి 2026 శనివారం రోజు మెగా కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించబడింది. రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టబడ్డాయి. ఈ మెగా కార్డ్ అండ్ సర్చ్ ఆపరేషన్‌ను కర్నూల్ సబ్ డివిజన్‌లో జె.బాబు ప్రసాద్, కర్నూల్ టౌన్ డీస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోలీసు అధికారులు, సిబ్బంది, స్పెషల్ టీమ్‌లు కలిసి గుర్తించిన హాట్‌స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు, అద్దె ఇళ్లు, విద్యార్థుల హాస్టళ్లు, పీజీ నివాసాలు, చిన్న లాడ్జీలు, ఖాళీ భవనాలు మరియు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో మరియు పాత గంజాయి మరియు నార్కోటిక్ కేసులలో ఉన్నటువంటి ముద్దాయిలను పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ కార్డన్ & సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా రాజ కర్నూల్ 3 టౌన్ పిఎస్ శేషయ్య సమక్షం లో మొత్తం 50 మంది పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ప్రజల వివరాలు, వాహనాల వివరాలు మరియు అనుమానాస్పద వ్యక్తులపై పరిశీలన చేపట్టారు.

**ఈ ఆపరేషన్‌లో భాగంగా:**

మొత్తం 120 మంది వ్యక్తులను తనిఖీ చేశారు 50 వాహనాలను తనిఖీ చేశారు సరైన పత్రాలు లేని 10 వాహనాలను గుర్తించారు, తరువాత వాహనాల పత్రాలు చూపిన తరువాత వాటిని తిరిగి సదరు వాహన యజమానులకు వారికీ అప్పగించారు. రౌడీ షీటర్లు మరియు సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులను స్పాట్ లో పిలిపించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించి వారికీ సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల వ్యాప్తిని పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" కింద ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేశాం

**పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



కర్నూలు, మార్చి 14:పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేశాం అని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల అంశం పై కలెక్టర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 16వ తేదీ నుండి రాష్ట్రమంతటా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతాయన్నారు. అందులో భాగంగా కర్నూలు జిల్లాలో 37 వేల 331 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు.. 160 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టామన్నారు. పరీక్షల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లకు సంబంధించి డిపార్ట్‌మెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించి వారికి తగిన శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎస్కార్ట్ సౌకర్యం, వాహనాలను ఏర్పాటు చేశామని, సమస్యాత్మక కేంద్రాల్లో సిసిటివి కెమెరాల నిఘా ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. సమీపంలోని జిరాక్స్ షాపులు మరియు ఇంటర్నెట్ సెంటర్లు మూసివేయబడతాయన్నారు. పరీక్షల సమయంలో అంతరాయం లేని విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకున్నాం అన్నారు. వేసవి కాలం దృష్ట్యా అన్ని కేంద్రాల్లో ఓఆర్ఎస్ ( ఓ ఆర్ ఎస్ ) ప్యాకెట్లు, త్రాగునీటి సౌకర్యం, ముఖ్యమైన మందులు మరియు మెడికల్ స్టాఫ్ పరీక్ష కేంద్రాల్లో అందుబాటులో ఉంటారన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం అన్ని 160 కేంద్రాలలో తగినంత ఫర్నిచర్ మరియు తాగునీటి సదుపాయం కల్పించారన్నారు. విద్యార్థులు మరియు సిబ్బంది కోసం ఏపీఎస్ఆర్‌టిసి ద్వారా ప్రత్యేక బస్సులు మరియు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడుతుందన్నారు. ప్రశ్న పత్రాలను 34 పోలీస్ స్టేషన్లలో భద్రపరిచామన్నారు. వీటిని పరీక్ష రోజు ఉదయం 8:00 గంటలకు తెరిచి, 8:30 కి కేంద్రాలకు చేరుస్తారన్నారు. పరీక్ష కేంద్రాల్లో తగినంత గాలి మరియు వెలుతురు ఉండేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్స్ తీసుకురాకూడదన్నారు. ఎలెక్ట్రానిక్ పరికరాలు ఏవీ అనుమతించబడవన్నారు.ఇన్విజిలేటర్లకు కూడా పరీక్ష కేంద్రాల లోపలికి మొబైల్ ఫోన్లు అనుమతించడం లేదన్నారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రాలు చేరుకునేందుకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఆల్ ది బెస్ట్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు కలెక్టర్ ఆల్ ద బెస్ట్ చెప్పారు. విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ కోరారు. ఉదయం 9 గంటలకే పరీక్షా కేంద్రం చేరుకోవాలని సూచించారు.అందువల్ల ఒత్తిడి ఉండదని సూచించారు.

# నంద్యాల జిల్లాలో మిన్నంటిన జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలులి



ప్రజా అంకితం నంద్యాల ప్రతినిధి పి . హనుమంతరావు :వీరమహిళల "జై జనసేన, జై పవన్ కళ్యాణ్" గర్జనతో మారుమోగిన వేదిక నంద్యాల జిల్లా జనసేన పార్టీ కార్యాలయం నందు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నంద్యాల జనసేన నాయకులు రాచమడుగు చందు, సుందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. వీరమహిళల "జై జనసేన, జై పవన్ కళ్యాణ్ "గర్జనతో మొదలైన వేడుకలు.జనసైనికులు ,నాయకులు వీరామహిళలు కేక్ కటింగ్ చేసుకొని, మిఠాయి పంచుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు రాచమడుగు చందు మాట్లాడుతూ దేశ, రాష్ట్ర రాజకీయలో మార్పు, సమాజశ్రేయస్సు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎర్పడిన పార్టీ జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ఉపిరిగా మర్చికొని సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తున్న ప్రతి జనసైనికుడికి, వీరమహిళలకు, నాయకులకు అభినందనలు తెలిపారు. నంద్యాల జిల్లా జనసేన పార్టీ బలోపేతానికి రాచమడుగు సోదరులు మరింత బలంగా కృషి చేస్తాం అనీ అలాగే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పలు సేవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో దేవనగర్ జనసేన నాయకులు రాచమడుగు రాంబాబు, సంజీవరాయుడు,శివశేఖర్,హరిజనవాడ నాయకులు తాగూర్,సుంకన్న,చిన్న,సర్దార్ రవి, ఫరూక్ సయ్యద్,ఫయాజ్,దుర్గ ప్రసాద్ వీరామహిళాలు తదితరులు పాల్గొన్నారు..

# రంజాన్ తోఫా అందించిన నారాయణ పాండే స్కూల్

**-రంజాన్ సందర్భంగా 250 మంది పేదలకు సహాయం**



నంద్యాల ప్రతినిధి . హనుమంతరావు :ఎన్జీవో ఎస్ కాలనీ నారాయణ పాండే హై స్కూల్లో ఘనంగా ఈద్ కిట్ల పంపిణీ నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలో ని నారాయణ పాండే హై స్కూల్ అధ్యక్షులు వి ఖాజా హుస్సేన్ మరియు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ యాకూబ్ పాఠశాల కరస్పాండెంట్ ఇషాక్ వలి ఆధ్వర్యంలో ఈద్ కిట్ ల పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఈఇమామ్ వఖాతిబ్ హాఫీజ్ షేక్ హిదాయతుల్లా సాహెబ్ మరియు మౌలానా బషీర్ అహ్మ ద్ పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ యాకూబు మాట్లాడుతూ రంజాన్ పండగని పురస్కరించుకొని ఆదాయం రెండున్నర పర్సెంట్ జకాత్ రూపంలో తీసి నటువంటి నిధి ద్వారా ఈద్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది పండగని సుఖసంతోషాలతో ఆనందదాయంగా జరుపుకోవాలని అల్లా ఆదేశాల మేరకు మా నారాయణ పాఠశాలలో గత నాలుగు సంవత్సరాలు నుండి దాదాపుగా 250 మంది పేదలు వితంతువులకు ఈ కిట్ల పంపిణీ చేయడం జరిగింది . ఈ కిట్ల ఉద్దేశం అల్లా ఆదేశాల మేరకు నిరుపేదలు కూడా పండుగ సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఇవ్వడం జరిగింది ఇందులో దాదాపుగా 13 రకాల వస్తువులను కిట్ రూపంలో ఇవ్వడం జరిగింది ముఖ్యఅతిథి అయినటువంటి ఈఇమామ్ వఖాతిబ్ హాఫీజ్ షేక్ హిదాయతుల్లా సాహెబ్ మాట్లాడుతూ ఈ యొక్క పాఠశాలలో ఈద్ కిట్ల పంపిణీ గత నాలుగు సంవత్సరాలుగా డాక్టర్ యాకూబ్ మరియు ఇషాక్ వలి వీరిద్దరి ఆధ్వర్యంలో పాఠశాలలో దాదాపుగా 500 కిట్లను పంపిణీ చేయడం జరిగింది అని వీ రు చేసినటువంటి యొక్క గొప్ప కార్యానికి ఆ అల్లా యొక్క దువా దీవెనలు ఎల్లప్పుడూ వీరితో ఉండాలని విరు మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టాలని చెప్పడం జరిగింది మౌలానా బషీర్ అహ్మద్ మాట్లాడుతూ యొక్క రంజాన్ నెల చాలా పవిత్రమైనదని ఈ నెలలో చాలామంది దానధర్మాలు చేసి అల్లా యొక్క కృపకు పాత్రులు అవుతారని ఈ నెలలో ప్రతి ముస్లిం కూడా ఉపవాసాలు నమాజ్ చేసి ఖురాన్ పటించడం జరుగుతుందని అదేవిధంగా జకాతు ఇవ్వడం ద్వారా పేద ప్రజలకు వాళు కూడా సుఖ సంతోషాలతో పండగ జరుపుకుంటారని చెప్పడం జరిగింది పాఠశాల యాజమాన్యం కేవలం ధార్మికంగా ఆధ్యాత్మికంగా కాకుండా విద్యాపరంగా కూడా పాఠశాలలో ఉన్నతమైన విద్యని పిల్లలకు అందిస్తున్నారని ఎవరైనా పేద విద్యార్థులు ఉంటే వారికి ఫీజులో రాయితీ కూడా ఇవ్వడం జరుగుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో తాహేరా సుల్తానా హెయిర్ సుల్తాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ మెంబర్ వి యూసుఫ్ సాయి వాణి పాఠశాల కరస్పాండెంట్ హుస్సేన్ బాషా మరియు నారాయణ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది



# మార్కెట్ యార్డులో మౌలిక వసతులు కల్పించాలి.

**గొర్రెల కాపరులను ప్రభుత్వం ఆదుకోవాలి..**

**సిపిఐ బనగానపల్లె మండల కార్యదర్శి శివయ్య..**



నంద్యాల ప్రతినిధి . హనుమంతరావు : బనగానపల్లె మార్కెట్ యార్డులో తాగునీటి సదుపాయం మరుగుదొడ్లు నిర్మించాలి దాదాపుగా రెండు తెలుగు రాష్ట్రాల నుండి బనగానపల్లె గొర్రెల సంతకు అన్ని ప్రాంతాల నుంచి బనగానపల్లెకు వస్తారు ఒక్కొక్క గొర్రెకు మేకకు 30 రూపాయలు వసూలు చేస్తున్నారు అయినా అక్కడ కనీస వసతులు లేవు ఎంతో మంది స్త్రీలు పురుషులు ఈ సంతకు కొనుగోలుదారులు వస్తూ ఉంటారు సిపిఐ గా విజ్ఞప్తి చేస్తా ఉన్నాం వసతులు కల్పించాలి అలాగే వర్షాకాలం రాబోతుంది వ్యాపారస్తులు రైతులు కొనడానికి అమ్మడానికి ఇక్కడికి వస్తారు వర్షం వచ్చినప్పుడు వ్యాపారి తీవ్రంగా నష్టపోతున్నాడు ఒక వ్యాపారి నష్టపోతే పదిమంది గొర్రె కాపరులు నష్టపోతారు ఎందుకంటే ఆ డబ్బు చెల్లించలేడు కాబట్టి సిపిఐ గా విజ్ఞప్తి చేస్తున్నాం అక్కడ రేకుల షెడ్లు నిర్మించాలని అలాగే నియోజక వర్గం లో చాలా మంది గొర్రెలు మేకలు పొట్టేలు వీటిపైనే ఆధారపడి ఉంటారు గత ప్రభుత్వాల్లో గొర్రెల లోన్లు ఇచ్చేవి ఆ స్కీం కింద 20 గొర్రెలు ఒక పొట్టేలు ఇచ్చేది ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆ స్కీమ్ తేవాలని విజ్ఞప్తి చేస్తున్నాం గౌరవ శాసనసభ్యులు ఆర్ అండ్ బి శాఖామంత్రి శ్రీ జనార్ధన్ రెడ్డి గారికి గొర్రెల కాపరుల ద్వారా విజ్ఞప్తి నియోజకవర్గంలో ఉన్నటువంటి గొర్రెల కాపరులను ఆదుకోవాలని సిపిఐ విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు సుబ్బారెడ్డి మండల సమితి సభ్యులు శివ నాగయ్య సుబ్బయ్య నరసమ్మ రమేష్ మౌల తదితరులు పాల్గొన్నారు

# జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం



నంద్యాల ప్రతినిధి పి . హనుమంతరావు :జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు వ్యవస్థాపకులు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన సేవా కార్యక్రమం పిలుపుమేరకు మహానందిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులను అందజేశారు. కార్యక్రమంలో మండల జనసేన పార్టీ నాయకులు కాకర్ల శివ చక్రపాణి కాకర్ల పుల్లయ్య, రమేష్, మహేశ్వరయ్య, రామకృష్ణ, చందు, రామసుబ్బయ్య, దుర్గ, నాగేషు, పలువురు పాల్గొన్నారు.

# అంకాలమ్మ తల్లి తిరుణాలకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఆహ్వానం




నంద్యాల మార్చి 14 :గోస్పాడు మండలం, సాంబవరం గ్రామంలో వెలసియున్న శ్రీ అంకాలమ్మ తల్లి తిరుణాల మహోత్సవ ఆహ్వాన పత్రికను నంద్యాల మంత్రి క్యాంపు కార్యాలయం నందు రాష్ట్ర మైనారిటీ మరియు న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి సాంబవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు శనివారం అందజేశారు. ఉగాది పండుగను పురస్కరించుకుని గ్రామంలో శ్రీ అంకాలమ్మ తల్లి తిరుణాల మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని. పండుగ రోజున ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేసిన "ఎద్దుల బల ప్రదర్శన" (బండ లాగుడు పోటీలను) ప్రారంభించవలసిందిగా మంత్రి ఫరూక్ ని సాంబవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గోస్పాడు మండల కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వర్ రెడ్డి , సాంబవరం గ్రామ మాజీ సర్పంచ్ జూపల్లి రామగోపాల్ రెడ్డి , టిడిపి నాయకులు జూపల్లి రామ భూపాల్ రెడ్డి ,జూపల్లి వెంకటరమణారెడ్డి , వాల్మీకి సంఘం సభ్యులు ఎస్ ఆదినారాయణ ,గోపవరం చంద్రుడు ,ఎం వెంకటయ్య చెన్నూరు నాగేంద్ర ,కొత్తపల్లి నాగలింగం ,కడియాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com
ఆదివారం - 15 - మార్చి - 2026

## శెలవు దినములలో కూడా ఆస్థిపన్నుల చెల్లింపులకు
# కౌంటర్లు ఏర్పాటు చేయడమైనది

రాజమహేంద్రవరం, మహి న్యూస్, మార్చి 14 : 2025-2026 ఆర్థిక సంవత్సరము ది.31-03-2026 తేదితో ముగియుచున్నందున ఆస్థిపన్ను, ఖాళీస్థలము పన్ను మరియు నీటి చార్జీలు చెల్లింపుదారుల సౌకర్యార్థం శెలవు దినము అయిన ది.15-03-2026 (ఆదివారం) కూడా నగరపాలక సంస్థ ట్రెజరీ నందు పన్ను చెల్లింపునకు వెసులుబాటు కల్పించబడినది. అటులనే పన్ను చెల్లింపుదారులు ఆన్ లైన్ ద్వారా గాని చెక్కుల ద్వారా గాని CDMA.AP.GOV.IN పోర్టల్ నందు గాని చెల్లించవచ్చును. మరియు సమీప సచివాలయములలో పరిపాలనా కార్యదర్శి ద్వారా కూడా పన్నులు చెల్లించవచ్చును. కావున ఆస్థిపన్ను, ఖాళీస్థలముదపన్ను మరియు నీటి చార్జీలు చెల్లించవలసినవారు ఈ సదవకాశమును వినియోగించుకొనవలసినదిగా తెలియజేయడమైనది. మరియు ఈ దిగువ సచివాలయములలో ఏర్పాటు చేయబడిన ప్రత్యేక కౌంటర్లు కూడా ఉదయం గం.9:00 నుండి సాయంత్రం గం.4:00 వరకు పనిచేయును.

1. గాంధీ ప్రకాష్ నగర్ రౌండు పార్కు వద్ద గల 14 మరియు 15 వ సచివాలయములు
2. కోటిపల్లి బస్టాండు వద్ద గల 36వ సచివాలయము
3. రైల్వే స్టేషన్ వద్ద గల కన్నమ్మ గుడి సమీపమున గల పాత మీ సేవా కేంద్రములోని 47వ సచివాలయము
4. నారాయణపురంలోని వాంబే కాలనీ వద్ద గల 3వ సచివాలయము
5. వి.ఎల్.పురం రైతు బజారు ప్రక్కన గల 20వ సచివాలయము
6. 47వ వార్డు బర్మాకాలనీలో వాటర్ ట్యాంకు వద్ద గల 89వ సచివాలయము.
7. 38వ వార్డు సీతంపేట రిజర్వాయరు ప్రక్కన గల 81వ సచివాలయము
8. లాలాచెరువు సచివాలయము నెం.2

# ఉల్లాస్ అక్షర ఆంధ్రా పరీక్షకు 90,426 మంది

గుంటూరు, మహి న్యూస్, మార్చి 14 : ఉల్లాస్ అక్షర ఆంధ్రా అభ్యర్థులకు ఈ నెల 15వ తేదీన పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ఈ పరీక్షలకు జిల్లాలో 90,426 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. జిల్లాలో 1485 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. అభ్యర్థులు తమకు అవకాశం ఉన్న సమయంలో వచ్చి పరీక్షలు రాసుకునే సదుపాయం ప్రభుత్వం కల్పించింది. పరీక్షను రెండు గంటల పాటు నిర్వహించడం జరుగుతుంది. ఈ పరీక్షలు 150 మార్కులకు ఉంటుంది, అందులో 50 మార్కులు చదవడానికి, 50 మార్కులు రాయడానికి, 50 మార్కులు అంకెల పరిజ్ఞానంపై ఉంటుంది. ఒక్కో విభాగంలో 17 మార్కులు సాధిస్తే ఉత్తీర్ణత పొందినట్లు భావిస్తారు. జిల్లాలో 90,426 మంది నమోదు కాగా, 9,043 మంది వాలంటీర్లు బోధించారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పలు కేంద్రాలను తనిఖీ చేసి అభ్యర్థుల పరిజ్ఞానం పరిశీలించారు. అనంతరం పలు సూచనలు అందించారు. వయోజన విద్యా డిప్యూటీ డైరక్టర్ ఆంజనేయులును, మండల ప్రత్యేక అధికారులను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణత సాధించాలనే ధ్యేయంతో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.

# గోదావరిలో మహిళ మృతదేహం లభ్యం



యానాం, మహి న్యూస్, మార్చి 14.: యానాం గౌతమీగోదావరిలో శనివారం ఉదయం మహిళ మృతదేహం లభ్యమయ్యిందని ఎస్సై పునీత్రాజ్ తెలిపారు. రాజీవ్బీచ్ సమీపంలో మృతదేహం ఉందని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనా స్థలికి వెళ్లి మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకువచ్చినట్లు తెలిపారు. మృతిచెందిన 40 ఏళ్ల మహిళ బళ్ల షర్మిల, కడియం వివర్స్ కాలనీ పొట్టిలంకగా గుర్తించినట్లు తెలిపారు. ఆమె భర్త పేరు వీరసత్యనారాయణగా ఆధార్కార్డులో నమోదై ఉందన్నారు. మృత దేహాన్ని యానాం జనరల్ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. మహిళ ఆత్మహత్యకు పాల్పడిందా, వేరే ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనే కోణంలో విచారిస్తున్నట్లు తెలిపారు. ఎసీఎ ఎస్సై పోసియ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సీనియర్ రిపోర్టర్ అమర్ నాథరెడ్డి బెంగళూరులో అకాల మృతి బాధాకారం



పోరుమామిళ్ల: కడప. మహిన్యూస్. మార్చి:14: గతంలో కలసపాడు మండల ఆంధ్రజ్యోతి రిపోర్టర్ గా పనిచేసిన అమర్నాథ్ రెడ్డి బెంగుళూరులో శుక్ర వారం రాత్రి 10:30 గంటలకు తుది శ్వాస వదిలారని వారి బంధువులుతెలిపారు.వివరాలల్లోకెళితే ఇటీవల బెంగుళూరులో ఉన్న అమర్నాథ్ రెడ్డికి అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో హాస్పిటల్లో చేర్పించారు. ప్రస్తుతం ఆయన వెంటిలేటర్పైచికిత్సపొందుతు శుక్రవారం రాత్రి 10 :30 గంటలకు తుది శ్వాస వదిలారని వారి కుటుంబ సభ్యులు బందువులు తెలిపారు.ఆయన మృత దేహాన్ని అంబులెన్స్ లో లింగారెడ్డి పల్లెకు శనివారం ఉదయం 8 గంటల కు అమర్రెడ్డి పార్థవ్ దేహన్నీ తీసుకు రావడం జరిగిందని కుటుంబ సభ్యులు బందువులుతెలిపారు.ఆయన మృతి చెందిన విషయం తెలియడం తో బంధువులు స్నేహితులు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు మృత దేహాన్నీ చూసి కన్నీరు మున్నీరు ఏడ్చుటం దుఃఖ సాగరం లో కుటుంబ సభ్యులను ఓదార్చడం, గ్రామ ప్రజలు బంధువులు తరలి వచ్చి నివాళులు అర్పించారు. ఈ రోజు అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు వారీ బందువులు ఆయన భార్య,కుమారుడు.బందువులు స్నేహితులు దుఃఖసాగరం లో ఉండటం వల్ల వారిని ఓదార్చదం కష్ట సాధ్యం అయిందని గ్రామ ప్రజలు తెలిపారు.

# డిపార్ట్మెంట్ ఆఫీసర్ పై దాడిచేసిన ప్రిన్సిపల్ ఇందిర ను వెంటనే సస్పెండ్ చేయాలి

### బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సగిలి గుర్రప్ప



కడప. మహిన్యూస్. మార్చి:14: కడప జిల్లా పెండ్లిమర్రి జూనియర్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫీసర్ పై దాడిచేసిన ప్రిన్సిపల్ ఇందిర పై వెంటనే ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే ఆమెను సస్పెండ్ చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సగిలి గుర్రప్ప డిమాండ్ చేశారు. శనివారం అయిన విలేకరులతో మాట్లాడుతూ. కడప జిల్లా పెండ్లిమర్రి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలలో డిపార్ట్ మెంట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న భూత లింగేశ్వర రావు గారిపై అదే కళాశాల ప్రిన్సిపల్ ఇందిర దాడిచేసి కులం పేరుతో దూషించడం దారుణమన్నారు. పరీక్షల విధులలో ఉన్న అబ్జార్వర్ ఎస్.టి కులానికి చెందిన వారు కావడంతో అగ్రవర్ణాలకు చెందిన ప్రిన్సిపల్ ఇందిర దాడిచేయడం హేయమైన చర్య అని వారు తెలిపారు. దాడి జరిగి పది రోజులు అవుతున్నా ఇంతవరకు ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. అధికారులు ప్రిన్సిపల్ ఇందిరా కు వాత్తాసుపలుకుతూ ఆమెను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని వారు విమర్శించారు. గతంలో కూడా ప్రిన్సిపల్ ఇందిర కళాశాలలో లెక్చరర్స్ పై, విద్యార్థులపై దాడి చేసిన ఘటనలు అనేకం ఉన్నాయన్నారు. అయినా కూడా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారులు స్పందించి ప్రిన్సిపల్ ఇందిరా ను సస్పెండ్ చేసి, ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# సరోజినీ నగర్ టిడ్కో గృహాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి, అధికారులకు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే మాధవి ఆదేశం



కడప. మహిన్యూస్.మార్చి. 14: కడప నగరంలోని సరోజినీ నగర్ టిడ్కో గృహ సముదాయాలను తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి మరియు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డెప్ప మాధవి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు గృహాల నిర్మాణ నాణ్యతను మరియు పెండింగ్లో ఉన్న మౌలిక వసతుల పనులను నిశితంగా పరిశీలించారు. అనంతరం వారు అధికారులతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఏళ్ల తరబడి టిడ్కో గృహాల పంపిణీ నిలిచిపోయిందని, లబ్ధిదారులు తమ సొంతింటి కల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. నిలిచిపోయిన విద్యుత్, డ్రైనేజీ మరియు తాగునీటి సరఫరా పనులను తక్షణమే వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి అని, లబ్ధిదారులకు అన్ని రకాల సౌకర్యాలతో కూడిన ఇళ్లను వీలైనంత త్వరగా అందజేయడమే తమ ప్రాధాన్యత అని వారు స్పష్టం చేశారు. పనుల్లో జాప్యం వహించకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఆర్.టి.సి నిబంధనల మేరకు దుకాణాలు కేటాయింపు

గుంటూరు, మహి న్యూస్, మార్చి 14 : ఆర్.టి.సి నిబంధనల మేరకు బస్ స్టేషన్ లో దుకాణాలు కేటాయింపు జరిగిందని జిల్లా ప్రజా రవాణా అధికారి సామ్రాజ్యం తెలిపారు. శుక్రవారం ఒక దినపత్రికలో "తీరు మారలేదు" అనే శీర్షికన ప్రచురితమైన వార్తపై స్పందిస్తూ బస్టాండ్లో పనిచేస్తున్న స్టాళ్లను ఆర్.టి.సి నిర్దేశించిన విధానాలు, లైసెన్స్ ఒప్పందాలకు కట్టుబడి మాత్రమే కేటాయించడం జరిగిందని స్పష్టం చేశారు. ఒప్పందంలో నిర్దేశించిన నిబంధనలు, షరతుల ప్రకారం, లైసెన్స్ దారులు కేవలం ఆమోదించిన వస్తువులను మాత్రమే విక్రయించడానికి అనుమతించడం జరుగుతుందని వివరణ ఇచ్చారు. బస్టాండ్ ఆవరణలో పరిశుభ్రత, సరైన క్రమశిక్షణను పాటిస్తూనే, ధరల జాబితాలను అందరికీ కనిపించేలా ప్రదర్శించాలని, వస్తువులను ఖచ్చితంగా గరిష్ట చిల్లర ధర ప్రకారమే విక్రయించాలని సూచించడం జరిగిందన్నారు. అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, కంట్రోలర్లు, భద్రతా సిబ్బందితో కలిసి గుంటూరు బస్టాండ్లో ఉన్న స్టాళ్లపై తరచుగా తనిఖీలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. గుంటూరు ప్రాంతీయ మేనేజర్ కూడా బస్టాండ్ను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ, స్టాళ్ల లైసెన్స్ దారులు లైసెన్స్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఎం.ఆర్.పి ధరల కంటే అధిక మొత్తాన్ని వసూలు చేయడం, అనుమతి లేని వస్తువులను విక్రయించడం, ధరల జాబితాను ప్రదర్శించకపోవడం, ఆన్లైన్ ఫిర్యాదులు రావడం వంటి అంశాలపై ప్రతి నెలా స్టాళ్లపై జరిమానాలు విధించడం జరుగుతుందని చెప్పారు. జనవరి 2026 నెలలో స్టాళ్లపై మొత్తం 32 జరిమానాలు, ఫిబ్రవరి 2026 నెలలో 36 జరిమానాలు విధించామని తెలిపారు. సగటున, గుంటూరు బస్టాండ్ ఆవరణలో ఉన్న స్టాళ్లపై ప్రతి నెలా సుమారు 35 జరిమానాలు విధించడం జరుగుతుందని అన్నారు. 2026 మార్చి 13వ తేదీన గుంటూరు ప్రాంతీయ మేనేజర్, బస్టాండ్ అధికారులతో కలిసి ఒక సమగ్ర తనిఖీని నిర్వహించారని, స్టాళ్లను నిర్వహించేవారికి లైసెన్స్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారన్నారు. ఎం.ఆర్.పి కంటే ఎక్కువ ధరకు వస్తువులను విక్రయించకూడదని లేదా అనుమతి లేని ఉత్పత్తులను అమ్మకూడదని వారికి స్పష్టంగా ఆదేశించడం జరిగిందన్నారు. ఏదైనా నిబంధన ఉల్లంఘన జరిగినా లేదా ప్రయాణికుల నుండి ఏదైనా ఫిర్యాదు వచ్చినా... ఆయా నిబంధనల ప్రకారం స్టాల్ లైసెన్స్ రద్దు చేయడంతో సహా కఠినమైన చర్యలను తీసుకుంటామని అన్నారు. అధికారులు కార్పొరేషన్ నియమాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా తమ విధులను శ్రద్ధగా నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఆర్.టి.సి తన అన్ని కార్యకలాపాలలో పారదర్శకత, క్రమశిక్షణను కొనసాగించడానికి కట్టుబడి ఉందన్నారు. ముందు జాగ్రత్త చర్యగా, ప్రయాణించే ప్రజల ప్రయోజనాల దృష్ట్యా, బస్ స్టేషన్ అధికారులు పర్యవేక్షణను ముమ్మరం చేయడం జరిగిందని, లైసెన్స్ షరతులను కఠినంగా పాటించేలా, ప్రయాణీకులకు ఎటువంటి అసౌకర్యాన్ని కలుగకుండా తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఎం.ఆర్.పి కంటే ఎక్కువ మొత్తం వసూలు చేయడంపై ఫిర్యాదులను నివారించడానికి, ప్రతి నెలా స్టాల్ యజమానులతో తరచుగా సమావేశాలు నిర్వహిస్తున్నామని, ఏదైనా అధికంగా వసూలు చేస్తే పిర్యాదు చేయాలని ఆన్ డ్యూటీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వద్ద విచారణ నిర్వాహకుల ద్వారా తరచుగా ప్రకటనలు ఇస్తున్నామని తెలిపారు. ప్రయాణీకుల నుండి ఫిర్యాదును వెంటనే స్వీకరించడం, ఒప్పందంలోని నిబంధనలు, షరతులు ఉల్లంఘిస్తే వెయ్యి రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని వివరించారు.

# కూటమి ప్రభుత్వం పేదలకు భూ పంపిణీ అమలు చేయాలి

### జెడ్ హెచ్ డి సి దళితుల భూములకు పట్టాలు ఆన్లైన్లో అమలు చేయాలి
### గ్రామాలలో ఉపాధి పనులు వెంటనే ప్రారంభించాలి
### వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ వెంకటేశ్వర్లు డిమాండ్
### గ్రామాలలో భూమిలేని నిరుపేదలకు కూటమి ప్రభుత్వం భూపంపిణీ అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు

కడప. మహిన్యూస్. మార్చి:14: శనివారం ఉదయం కడప యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామీణ పేదల వలసల నివారణకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పనులు 200 రోజులు పనులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు రెండు ఎకరాలు అమలు చేయాలని భూ సదస్సు జిల్లా అధ్యక్షులు జి శివకుమార్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ పేదలకు సెంటు భూమి భూ పంపిణీకి నోచుకోలేదు అన్నారు రాష్ట్రంలో పరిపాలించిన టిడిపి వైసిపి బిజెపి కూటమి ప్రభుత్వాలు పేదలకు భూ పంపిణీ అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు జిల్లాలో కాశి నాయన కలసపాడు పోరుమామిళ్ల బద్వేలు అట్లూరు బి కోడూరు బ్రహ్మంగారిమఠం మైదుకూరు ఖాజీపేట ఒంటిమిట్ట సిద్ధవటం నందలూరు రాజంపేట పెండ్లిమర్రి సికెదిన్న వియన్ పల్లె ముద్దనూరు తదితర మండలలో ప్రభుత్వ భూములను రాజకీయ నాయకులు పలుకుబడి కలిగిన వారు ప్రజాప్రతినిధులు బంధువులు ధనవంతులు ఇతర జిల్లాలకు చెందిన వారు అనగ్రహాలు 14 సంవత్సరాలలో 2 లక్ష ఎకరాల ప్రభుత్వ భూములు భూ అక్రమాలకు పాల్పడినారు అసైన్డ్ చట్టాన్ని 9/77 ఉల్లంఘించి రెవెన్యూ అధికారులతో లాలూచీపడి దొంగ పాస్ బుక్కులు పట్టాలు ఆన్లైన్లో నమోదు చేయించుకున్నారు బ్యాంకులలో లోన్లు పెట్టి కోట్ల రూపాయలు సొమ్ము చేసుకున్నారు కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులో పెద్ద ఎత్తున నిర్వహించారు సంవత్సరమైనా ఒక ఎకరం స్వాధీనం చేసుకోలేక పోయింది అన్నారు భూముల అన్యకాంతమైనయని అర్జీలు వచ్చినాయి వాటిని పరిగణనలోకి తీసుకొని పోలీస్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి అనగ్రహాలు వద్ద ఉన్న ప్రభుత్వ భూములన్నీ స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా 14 సంవత్సరాల నుంచి సాగులో ఉన్న పేదలకు కూడా పట్టాలు మంజూరు చేయాలన్నారు జిల్లాలో 50 సంవత్సరాల నుంచి జడ్ హెచ్ డి సి సొసైటీ భూములు సాగు చేస్తున్న గోపవరం ముత్తుకూరు నంద్యాల పేట చెములూరు చల్లగిరి గల రెవెన్యూ గ్రామాలలో దళితులకు పట్టాలు ఆన్లైన్లో రైతు భరోసా క్రాఫ్ ఇన్సూరెన్స్ రుణమాఫీ తదితర సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యం వహించటం సమంజసం కాదన్నారు వెంటనే వారందరికీ పట్టాలు ఆన్లైన్లో రైతు భరోసా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం యధావిధిగా అమలు చేయాలని కోరారు వి బి జి రామ్ జి స్కీంవల్ల గ్రామీణ పేదలు తీవ్రంగా నష్టపోతారు రాష్ట్ర ప్రభుత్వం పైన 40 శాతం నిధులు జమ చేయాల్సి ఉంటుంది కాబట్ట రాష్ట్రంపై తీవ్ర ప్రభావం పడుతుంది వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు ఇప్పటివరకు కడప జిల్లాలో ఉపాధి పనులు కూలీలకు పనులు కల్పించలేదు గత సంవత్సరం ఉపాధి అధికారులు కూటం ప్రభుత్వం 50 రోజులకు మించి కూలీలకు పనులు కల్పించలేదు అన్నారు వెంటనే పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అసైన్డ్ భూములను 22 ఎ రద్దుచేసి కార్పొరేట్లకు 50 వేల ఎకరాలు అసైన్డ్ భూములు ఎకరం 99 పైసలకు ఇవ్వడం దుర్మార్గం అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి అన్వేష్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి మనోహర్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి దస్తగిరి రెడ్డి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బండి జకరయ్య జిల్లా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వి శివ కుమార్ ఉపాధ్యక్షులు దాసరి వెంకటేష్ కొనేటి నరసయ్య ఎంబడి పోలయ్య సురేష్ బాబు ఎన్ వీరయ్య అట్లూరు మండల కార్యదర్శి ఈ రమణయ్య కలర్స్ పాడు మండల అధ్యక్ష కార్యదర్శులు ఎడ్ల లాజర్ కాశినాయన మండల కార్యదర్శి కిరణ్ కుమార్ ప్రొద్దుటూరు మండల అధ్యక్ష కార్యదర్శులు శేఖర్ డేవిడ్ రాజ్ బ్రహ్మంగారిమఠం మండల అధ్యక్ష కార్యదర్శులు హరి గోవిందస్వామి సుబ్బమ్మ మైదుకూరు మండల్ నాయకులు బాల వెంకటయ్య సుబ్బరామయ్య పోరుమామిళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు సత్యమయ్య వీరభద్రయ్య ఒంటిమిట్ట కార్యదర్శి శివ సీకే దిన్నె పెండ్లిమర్రి తదితర మండలాల నుంచి వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు కార్యకర్తలు పాల్గొన్నారు

# రాజంపేట సమస్యలకు త్వరలో పరిష్కారం

### సానుకూలంగా స్పందించిన చంద్రబాబు -పోలి సుబ్బారెడ్డి



రాజంపేట. మహిన్యూస్. మార్చి:14 : రాజంపేట నియోజకవర్గ దీర్ఘకాలిక సమస్యలకు త్వరలో పరిష్కారం లభించనుందని రాజంపేట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలి సుబ్బారెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి రాజంపేట నియోజకవర్గ సమస్యలను తీసుకెళ్లడం జరిగిందన్నారు. ముఖ్యంగా కొట్టుకెళ్లిన అన్నమయ్య జలాశయము, రైతాంగం వివిధ రకాలుగా ఎదుర్కొంటున్న సమస్యలు, తాళ్లపాక, ఒంటిమిట్టలను ఆధ్యాత్మిక పర్యాయక కేంద్రాలుగా తీర్చిదిద్దే ప్రక్రియ, మున్సిపాలిటీలో ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యా, వైద్య పరంగా అవసరమైన వసతులు, రహదారుల విస్తరణ, ఇరిగేషన్ పరంగా చేపట్టాల్సిన అభివృద్ధి, పార్లమెంట్ కేంద్రానికి సంబంధించి అనేక సమస్యలపై ప్రాధాన్యతాపరంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. రాజంపేట నియోజకవర్గం చారిత్రాత్మకంగా విశేష ప్రాశస్త్యం కలిగిందని, ఈ నియోజకవర్గాన్ని ప్రత్యేక దృష్టితో పరిశీలించి నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా వర్షాభావ సమస్యలతో పాటు ఉద్యానవన వంటలు వితరణ మిత్రులుకుంటున్న వివిధ రకాల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలపై కూడా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంటి పరిపాలనాధ్యక్షుడు ముందు చూపు వల్ల రాష్ట్ర అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి పరంగా ముందుకు నడుస్తున్నట్లు తెలిపారు. పారిశ్రామికంగా గతంలో ఎన్నడూ లేని విధంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి వల్ల జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కూడా పారిశ్రామికంగా అత్యంత వేగంగా ముందుకు నడుస్తున్న రాష్ట్రముగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా లక్షలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధిపరంగా అవకాశాలను కూటం ప్రభుత్వం కల్పిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే అమరావతి అత్యాధునిక అన్ని వసతులతో ప్రపంచ స్థాయిలో ఉత్తమ రాజధానిగా రూపుదిద్దుకోనుందన్నారు రాజంపేట నియోజకవర్గంలో చంద్రబాబును పర్యటించవలసిందిగా కోరడం జరిగిందని కూడా పోలి సుబ్బారెడ్డి తెలిపారు.

# వెలిగల్లు ప్రాజెక్టు నుండి రైతులకు ని కాల్వలు ద్వారా సాగునీరు ఇవ్వాలి

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ
### అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్



గాలివీడు. కడప. మహిన్యూస్. మార్చి: 14: వెలిగల్లు ప్రాజెక్టు నుండి రైతులకు సాగునీరు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ కోరారు శుక్రవారం గాలివీడు మండలం ఎగువ గొట్టి వీడు గ్రామంలో సాగునీటి పై కరపత్రాలు. పంపిణీ చేశారు. ఈ సందర్భంగా. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాధ. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాధవరం, గొర్లమదీడు,దిగువగొట్టి వీడు, ఎగువగొట్టివీడు , గోరన్ చెరువు గ్రామాల్లో ఉన్న ప్రతి గుంటకు ప్రతి చెరువుకు వెలిగల్లు ప్రాజెక్టు నుండి కాల్వలు ద్వారా సాగునీటిని నింపి గ్రామాలల్లో ఉన్న ప్రతి రైతును ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి రైతు కూడా వెయ్యి నుంచి 13 వందల అడుగుల లోతు వరకు బోరు బావులు వేసినా కూడా నీరు పడడం లేదని అన్నారు. ప్రతి రైతు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి బోరు బావులు వేసుకున్న నీరు పడక అప్పుల ఊబిలో కూరుకుపోతూ ఆత్మహత్యల కు గురవుతున్నారని తెలియజేశారు. ఈ ప్రాంత గ్రామాల్లో ఉన్న ప్రతి బాగుపడాలంటే ప్రతి రైతు సంతోషంగా ఉండాలంటే సాగునీరు మాత్రమే మార్గం అన్నారు. అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్లుగా ఈ ప్రాంత రైతుల పరిస్థితి ఉందన్నారు. పక్కనే ఉన్న వెలుగుల ప్రాజెక్టు నుండి రైతులకు సాగునీరు అందియక పోవడం చాలా బాధాకరం అన్నారు. కాబట్టి ఈ ఐదు గ్రామాల్లో ఉన్న ప్రతి చెరువు కు ప్రతికుంటకు వెలిగల్లు ప్రాజెక్టు నుండి కాల్వవల ద్వారా సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ముఖ్యంగా మాధవరం గొర్లమదీడు దిగువ గొట్టి వీడు ఎకవగొట్టి వీడు గోరన్ చెర్వు గ్రామాల రైతులు అందరు సాగునీరు వచ్చే వరకు. పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ చేపట్టిన సాగునీరు కోసం పోరాటానికి స్వచ్ఛందంగా కదిలి రావాలని ఆయా గ్రామాల ప్రజలకు పిలుపునిచ్చారు.రేపటి నుంచి ఈ ఐదు గ్రామాలలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి పల్లెలో ప్రతి ఇంటిని కలుస్తాం అన్నారు.రాజకీయాలకతీతంగా పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా సాగునీరు కోసం ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి ముందుకు రావాలని పేరుపేరునా ఆయన రైతులను కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు ఎం పెద్దన్న, మాధవరం గ్రామ కార్యదర్శి మల్లికార్జున నాయుడు , నీలావతి, రాగవ,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు..

### ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు

ఇల్లందకుంట మండల్ 14: శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు. పెద్ద సంఖ్యలో బ్రహ్మోత్సవాలకు భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రత పనులు చేపడుతున్నట్లు అలాగే ఆలయానికి రంగులు వేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 25 వ తేదీ నుండి ప్రారంభమై ఏప్రిల్ 06 వ తేదీ వరకు ఏకాంత సేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో సుధాకర్ ధర్మకర్తలు పరమేష్, కిరణ్, రామ్ రెడ్డి, నారాయణరెడ్డి ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పింఛనుపై టెన్షన్ !!!

చీపురుపల్లి మార్చి 14 : రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి 2 ఏళ్ళు గడుస్తున్నా కొత్త పింఛనులు మంజూరు చేయకపోవడంపై సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు ఆవేదన చెందుతున్నాయి. అందులో ముఖ్యంగా వితంతువులు, వృద్ధులు అధికంగా ఉన్నారనటానికి ఏ మాత్రం సందేహం పడనక్కరలేదు. గత ప్రభుత్వంలో 3 లేదా 6 నెలల లోపు కొత్త పింఛనులు మంజూరు అయ్యేవని గట్టిగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రజల ఆవేదన ప్రభుత్వానికి వినిపించడం లేదా అని బాధను వ్యక్తపరుస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఈ విషయంపై స్పందించి కొత్త పెన్షన్ లు మంజూరు చేయాలని వారు కోరుతున్నారు.

# చేగుంటలో పేకాటపై పోలీసుల దాడి

### పేకాట ఆడుతున్న ఆరుగురి పై కేసు నమోదు, రూ.57,830నగదు, 3 ఫోన్లు స్వాధీనం
### మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు

చేగుంట మెదక్ మార్చి 14: మెదక్ జిల్లా చేగుంట మండలం బోనాల గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమా చారంతో పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.57,830 నగదు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మడుగుల అరుణ్, కేదారి చంద్రం, చిట్టం వెంకటేష్, పరా ప్రవీణ్, గోపాటి పెంటయ్య, మచ్చు శ్రీకాంత్లను పట్టుకున్నారు. టాస్క్ఫోర్స్ పోలీసులు ఈ దాడి నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఘటనపై చేగుంట పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి అక్రమ చర్యల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువత ఇలాంటి చెడు మార్గాలకు దూరంగా ఉండాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 100కు తెలియజేయాలని ప్రజలను కోరారు.

# ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సంబరాలు

### మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ సంబరాలు.
### ముఖ్య అతిథిగా పాల్గొన్న పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్.

స్థానిక కొత్తచెరువు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పూల శివప్రసాద్ అధ్యక్షతన స్థానిక మండల నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ పాల్గొని పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ అనంతరం, మండల కేంద్రంలోని నెహ్రూ కూడలి నందు బాణాసంచా పేల్చి, కేక్ కటింగ్ చేసి, నియోజకవర్గ నాయకులకు, జనసైనికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ 12 సంవత్సరాల క్రితం ఒక్కడితో మొదలైన పార్టీ ఈరోజు దాదాపు 13 లక్షల పైచిలుకు మంది సభ్యులతో పార్టీ బలపడిందని, పుట్టపర్తి నియోజకవర్గంలో కూడా జనసైనికులందరూ కష్టపడి పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చెయ్యాలని పిలుపునిచ్చారు. అలానే వ్యూహాలు పవన్ కళ్యాణ్ కి వదిలేయాలని అధ్యక్షుల వారి మాటే శిరోధార్యంగా పనిచేయాలని సూచించారు. అనంతరం పూల శివప్రసాద్ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి , మన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రజల కోసం పార్టీ పెట్టి నేటికి 12 సంవత్సరాలు పూర్తి చేసుకొని 13 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నామని, ఈ క్రమంలో పార్టీ ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని ఈరోజు రాష్ట్రంలో జనసేన పార్టీ లేకుండా రాజకీయం ఉండదు అనే రకంగా పార్టీ బలోపేతం అయిందని, కూటమి ప్రభుత్వంలో తమ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నడిపిస్తున్న శాఖల పనితీరు మరియు జరుగుతున్న అభివృద్ధిని గమనిస్తే ఆయనకు ప్రజల పట్ల ఉన్న నిబద్ధతను తెలియజేస్తాయని తెలిపారు. అలాగే మాలాంటి యువకులకు రాజకీయాలపై ఆసక్తి కల్పించి మమల్ని కూడా ప్రజలకు సేవ చేయడానికి పార్టీ ద్వారా అవకాశాలను కల్పించి, మరింత మందిని పార్టీకి ఆకర్షితులను చేస్తున్నారని, అలాగే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కూటమి లో జనసేన పోటీ చేసి స్థానాల్లో గెలిచేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లిసింగిల్ విండో డైరెక్టర్ దాసరి నారాయణ స్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పూల గోవర్ధన్, ఐటీ కోఆర్డినేటర్ విష్ణు వర్ధన్, మండల ప్రధాన కార్యదర్శి హనుమంతు నాయక్, స్థానిక మండల నాయకులు పూల వెంకటేష్, గాజుల నాగేంద్ర, పూల రెడ్డప్ప, గూడ సోము, నరేంద్ర, చింతల ప్రసాద్, సమ్మెట నాగేంద్ర, మారుతి, ముత్యాల కరుణాకర్, పవన్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీ డీన్‌గా సింహాచలం



ఎచ్చెర్ల, మహి న్యూస్, మార్చి 14: రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం, ఎచ్చెర్ల క్యాంపస్ విద్యార్థుల బాలుర సంక్షేమ విభాగం డీన్‌గా డాక్టర్ సింహాచలం శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ సంద్ర అమరేంద్ర కుమార్, పరిపాలనా అధికారి డాక్టర్ ముని రామకృష్ణ, డీన్ శివ రామకృష్ణ తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి, విద్యా సంస్థ అభివృద్ధికి డాక్టర్ సింహాచలం అనుభవం ఎంతో దోహదపడుతుందని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, క్యాంపస్-2 ఇన్‌ఛార్జ్ సాగర్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్పీజీ బాటిలింగ్ యూనిట్ ను తనిఖీ చేసిన కాకినాడ ఆర్డీవో..



కాకినాడ, మహి న్యూస్, మార్చి 14 : కాకినాడ స్థానిక యాంకరేజ్ పోర్టు నందు గల భారత్ ఎల్పీజీ గ్యాస్ బాటిలింగ్ యూనిట్ ను శనివారం కాకినాడ రెవెన్యూ డివిజన్ అధికారి ఎస్.మల్లిబాబు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశ్చిమాసియా యుద్ధ నేపథ్యంలో గ్యాస్ పంపిణీకి సంబంధించి ఇబ్బందులు సమర్థంగా ఎదుర్కొనేలా అధికార యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కాకినాడ డివిజన్లో గల గ్యాస్ కంపెనీ లలో పంపిణీకి సంబంధించి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థానిక యాంకరేజ్ పోర్టు నందు గల భారత్ ఎల్పీజీ బాటిలింగ్ యూనిట్ నందు రోజుకు 50 నుంచి 60 టన్నులు గ్యాస్ బాటిలింగ్ యూనిట్ సిలిండర్లు ఫీలింగ్ ద్వారా డిస్ట్రిబ్యూటర్లకు సప్లై జరుగుతుందని, ఈ ప్రక్రియ లో ఏవిధమైన ఆటంకం లేకుండా వాణిజ్య మరియు గృహ అవసరాలకు గ్యాస్ ఫిల్లింగ్ వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం రికార్డులు పరిశీలించి, వివరాలు ఆరా తీశారు. ఈ పరిశీలనలో ఆర్డీవో వెంట అర్బన్ తహసీల్దార్ వి.జితేంద్ర. రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు. తదితర రెవెన్యూ సివిల్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ నిల్వలుతగ్గిదని , ధరలు పెరుగుతున్నాయన్న
# అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దు

కాకినాడ, మహి న్యూస్, మార్చి 14 : తూర్పు మధ్య దేశాల్లో యుద్ధ పరిస్థితుల మూలంగా గ్యాస్ నిల్వలు తగ్గుతాయనే ప్రచారం జరుగుతోందని వచ్చిన సమాచారం కారణంగా , కాకినాడ జిల్లాలో జిల్లా సంయుక్త కలక్టరు అధ్వర్యంలో రెవిన్యూ , పౌర సరఫరా అధికారులు , ఆయిల్ కంపెనీ ప్రతినిధులు మరియు గ్యాస్ ఏజన్సీ డీలర్లుతో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ వినియోగదారులకు అవసరమైన వంట గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉంచు విధంగా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోంది . ఈ సందర్భంగా శనివారం జాయింటు కలక్టరు క్యాంప్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ హెచ్ పి సి ఎల్,బి పి సి ఎల్, ఐ వో సి ఎల్ మరియు భాగ్యనగర్ గ్యాస్ కంపెనీల సేల్స్ ఆఫీసర్లు , సివిల్ సప్లయ్ అధికారుల వారితో అత్యవసరంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ ఏజన్సీలకు వచ్చిన బుకింగ్ లకు అనుగుణంగా రీఫిల్స్ సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శనివారం రెవిన్యూ డివిజనల్ అధికారి , కాకినాడ వారు గ్యాస్ ప్లాంటును సందర్శించి ఉత్పత్తి వివరాలు పర్యవేక్షించారని మరియు మండల స్థాయిలో తహశీల్దార్ , ఉప తహశీల్దార్ మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ వారు వారికి కేటాయించిన గ్యాస్ ఏజన్సీలను సందర్శించి స్టాకు , డెలివరి , పెండింగు వివరాలు పరిశీలించరన్నారు. రెవిన్యూ , సివిల్ సప్లై అధికారులు అందరు గ్యాస్ సరఫరా అంశము పైన పర్యవేక్షణ చేశారన్నారు. క్షేత్ర స్థాయి నుండి వచ్చిన సమాచారం మేరకు వినియోగదారులు గ్యాస్ రిఫిల్ పూర్తిగా ఖాళి అవ్వకుండానే , ఆందోళన చెంది ముందుగా కొత్త రిఫిల్ బుక్ చేస్తున్నారని , కొత్త రీఫిల్ వచ్చిన 21 రోజుల వరకు మరియొక బుకింగ్ అవ్వదు,కావున , ఉన్న గ్యాస్ వినియోగించుకున్న తదుపరి మాత్రమే బుక్ చేసుకోవాలని , ఆ విధంగా ముందుగ బుక్ చేసుకుని నష్ట పోవద్దని తెలియచేసారు. కాకినాడ జిల్లాలో వినియోగదారులు వారికి ఎటువంటి ఇబ్బందికి గురికాకుండా ఉండు నిమిత్తం నిరంతరం గ్యాసు నిమిత్తం తగు సమాచారం అందించుటకు జిల్లా కలక్టరు కాంపౌండ్ నందలి జిల్లా పౌర సరఫరాల సంస్థ కార్యాలయం , కాకినాడ నందు ఫోన్ నెం . 8886903611 తో కంట్రోల్ రూము ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . సమావేశంలో జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి ఆర్.ఎస్.ఎస్.రాజు,ఇతర అధికారులు,ఎల్ పి జి సరఫరా సేల్స్ అధికారులు,గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 16 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న
## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

కాకినాడ, మహి న్యూస్, మార్చి 14 : జిల్లాలో ఈనెల 16వ తేదీ నుండి ఏప్రిల్ 01వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 28,921 విద్యార్థులకు 145 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని జిల్లా విద్యా శాఖాధికారి పి.రమేష్ తెలిపారు. పరీక్షలు 14,314 మంది బాలురు,14,607 మంది బాలికలు హాజరు కానున్నరు. పరీక్షలు ఉదయం 9:30 నుండి 12.45 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి పరీక్షా సమయానికి ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరాలని తెలిపారు. పరీక్షలు నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించి, జిల్లాకు మంచి పేరు తెచ్చేలా పరీక్షలు నిర్వహణ అధికార్లుకు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించామని అన్నారు. ఎక్కడ మాస్ కాపీయింగు, పేపర్ పరీక్ష పత్రాలు లీకేజీ వంటివి జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు ఫలితాలు రాష్ట్రంలో ప్రధమ స్థానంలో నిలిచేలా విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహించామని, సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కమాండు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామని, 9666714898 నెంబరుకు ఫోను చేసి విద్యార్థులకు ఏటువంటి ఇబ్బందులు కలిగినా తెలియ చెయ్యాలన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల విద్యార్థులందరూ హాల్ టికెట్ కొరకు స్వయంగా ఎంవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ నుండి పొందవచ్చును. హాల్ టికెట్ పై సదరు ప్రధానోపాధ్యాయులు సంతకం మరియు స్టాంప్ లేకపోయినను పరీక్షలకు అనుమతించబడును. విద్యార్థులకు పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చెయ్యడం జరిగిందని, హాల్ టికెట్ చూపించి ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని తెలిపారు. పరీక్షల నిర్వహణ కు ఆయా పరీక్ష కేంద్రాలు చీఫ్ సూపరింటెండెంట్,డిపార్ట్మెంట్ ఆఫీసర్స్,1845 మంది ఇన్విజిలేటర్ లను,06 అకస్మిక తనిఖీ బృందాలు,24 సిట్టింగ్ తనిఖీ బృందాలను నియమించామని తెలిపారు.అన్ని పరీక్ష కేంద్రాల్లో అవసరమైన ఫర్నిచర్,త్రాగునీరు, లైటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు.పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులు మరియు విధులు నిర్వహించే సిబ్బంది సెల్ ఫోన్ లను తీసుకొని రాకూడదన్నారు.పరీక్షలకు యూనిఫాం ధరించి హాజరు కాకూడదు.పరీక్షల సమయంలో వచ్చే వదంతులు నమ్మవద్దని సూచించారు.

## దేశవ్యాప్తంగా 203 పంచకర్మ యూనిట్లు..
## ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో కేంద్ర మంత్రి ప్రతాప్‌రావు జాదవ్



ఢిల్లీ/ఏలూరు, మహి న్యూస్, మార్చి 14: నేషనల్ ఆయుష్ మిషన్ (నామ్) కింద, 2014-15 నుండి 2024-25 మధ్య రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన ప్రతిపాదనల ప్రకారం ఇప్పటివరకూ 203 ఇంటిగ్రేటెడ్ ఆయుష్ హాస్పిటల్స్ (ఐఏహెచ్) యూనిట్లను స్థాపించడానికి ఆమోదం తెలిపినట్లు కేంద్ర ఆయుష్ వ్యవహారాల మంత్రి ప్రతాప్‌రావు జాదవ్ తెలిపారు. పంచకర్మ కార్యకలాపాల కోసం జిల్లా ఆసుపత్రులలో ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక వైద్యం వివరాలు కోరుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు శుక్రవారం లోకసభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. పంచకర్మ వైద్య కార్యకలాపాల కోసం ఆంధ్ర ప్రదేశ్ కు సంబంధించి కాకినాడ, విశాఖపట్నం జిల్లా ఆసుపత్రుల్లో నూతన భవనాలు నిర్మిస్తున్నామన్న కేంద్ర మంత్రి, వీటిలో 50 పడకలతో కూడిన థెరపీ గదులు ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కాకినాడలో భవన నిర్మాణం ఇప్పటికే పూర్తి కాగా, విశాఖలో నిర్మాణ దశలో ఉందని కేంద్ర మంత్రి జాదవ్ వివరించారు. ఈ పంచకర్మ యూనిట్లలో అందించే వైద్యం, రోగుల సంఖ్య వివరాలు కోరుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన మరో ప్రశ్నకు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి.. ఈ యూనిట్లలో ప్రత్యేకంగా ఆయుర్వేద, హోమియోపతి, యోగా, నాచురోపతి వైద్యం అందిస్తారని, అయితే ప్రజారోగ్యం రాష్ట్రాలకు చెందిన అంశమైనందున నిర్వహణ, చికిత్స పొందిన రోగుల డేటాను సంబంధిత రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలే నిర్వహిస్తున్నాయని స్పష్టం చేశారు.

# ఈనెల 15న అక్షర ఆంధ్ర ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్‌మెంట్ టెస్ట్ ఫైనల్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## 1,231 పరీక్ష కేంద్రాల ఏర్పాటు

కాకినాడ, మహి న్యూస్, మార్చి 14 : జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఈనెల 15న నిర్వహించే అక్షర ఆంధ్ర ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్మెంట్ టెస్ట్ ఫైనల్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడ ,వయోజన విద్యా శాఖ ఉపసంచాలకులు పసుపులేటి పోశయ్య తెలిపారు. మార్చి 15వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే అక్షర ఆంధ్ర ఉల్లాస్ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి అసెస్మెంట్ టెస్ట్( ఎఫ్ ఎల్ ఎన్ ఏ టి) 2025- 26 కు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కాకినాడ జిల్లాలో సెప్టెంబర్ 8 అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం రోజున తరగతులు ప్రారంభించి వాలంటరీ టీచర్ లు100 గంటలు అభ్యాసకులకు బోధన చేయడం జరిగిందన్నారు.దీనిలో 40గంటల పాఠ్య బోధన, 45గంల అభ్యాసన మరియు 15గం.లు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వారు రూపొందించిన ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత వీడియో పాఠాలు బోధించడంజరిగిందన్నారు. దీనిలో భాగంగా కాకినాడ జిల్లాలో 2029 సంవత్సర కాలంలోపు 3,39,963 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దవలసి ఉందని, దానిలో భాగంగా 2025-26 సంవత్సరానికి టార్గెట్ 1,03,081 మందిని డిఆర్డిఏ వారి ద్వారా 49,945 మంది, డ్వామా వారి ద్వారా 32,959 మంది,మెప్మా ద్వారా 20,177 మందిని పరీక్షలకు హాజరయ్యేటట్టుగా చేయటం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 1,231 పరీక్ష కేంద్రాలను గుర్తించి ,2062 మంది ఇన్విజిలేటర్ కం వాల్యుయేటర్ని నియమించడం జరిగిందన్నారు. రేపు రాయబోయే పరీక్షలో పురుషులు 33,000 మంది మహిళలు 70 వేల మంది అభ్యాసకులు హాజరై పరీక్ష వ్రాయడం జరుగుతుందన్నారు .దానికి సంబంధించిన ప్రశ్న పత్రాలు అన్నీ కూడా కేంద్రాలకు పంపించడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లును మండల అక్షరాస్యతా కమిటీ చైర్మన్ లైన యంపిడి వో లు మరియు సభ్యులు యంఇఓ 2 ప్రాథమిక పాఠశాలలు, ఐసీడీఎస్ నుంచి అంగన్వాడీ కేంద్రాలు, పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. అభ్యాసకులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల సమయంలో వారికి అనువైన సమయంలో ఈ పరీక్ష రాసే వెసులుబాటు ప్రభుత్వం కల్పించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా ఈ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలన చేయటానికి గాను గగన్ కుమార్ కామత్ ,పరీక్ష కేంద్రాల పర్యవేక్షణ అధికారి గా కేంద్ర ప్రభుత్వం నియమించడం జరిగిందన్నారు. కాబట్టి అన్ని సెంటర్లలో పరీక్షల్లో అభ్యర్థులు పాస్ మార్కులు రావాలంటే చదవటంలో 50 మార్కులకు కనీసం 17 మార్కులు ,రాయడంలో50మార్కులకు కనీసం 17 మార్కులు అలాగే న్యూమరసీఅంటే లెక్కలు చేయడంలో50కి కనీసం 17 మార్కులు మొత్తం 51మార్కులువచ్చినట్లయితే వారు పాస్ అయినట్లు లేని పక్షంలో 51 మార్కులకు ఒక ఐదు మార్పులు తగ్గినప్పుడు గ్రేస్ మార్కులుగా కలపడం జరుగుతుందన్నారు. కానీ ప్రతి అంశం చదవటం, రాయటం లెక్కలు చేయడంలో కనీసంగా విడి విడిగా 17 మార్కులు రావాల్సి ఉందన్నారు. అదేవిధంగా పరీక్షల్లో 51 మార్కులు రానివారు అంటే 150 మార్కులకి పరీక్షలకు జరుగుతాయన్నారు . పరీక్షల లో 51 మార్కులు రానివారు నీడ్ టు ఇంప్రూవ్ అని మనం రాయవలసి ఉంది ఫెయిల్ అనే పదాన్ని ఉపయోగించి అభ్యాసకులను చిన్న బుచ్చటం అనేది మంచిది కాదనే ఉద్దేశంతో అలా చేయడం జరుగుతుందన్నారు కాబట్టి ఈ పరీక్షల అనంతరం ఇన్విజిలేటర్స్ పరీక్ష పత్రాలని దిద్ది మార్కులను కూడా ప్రకటించవలసి ఉంది అదేవిధంగా అవార్డు షీట్లో మార్క్స్ ను వేసి సంబంధిత వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ల ద్వారా అక్షరాంధ్ర యాప్ లో మార్కులను అప్లోడ్ చేయవలసిందిగా ప్రభుత్వం వారు తెలియజేయడం జరిగిందన్నారు.

# అమరజీవి విగ్రహావిష్కరణకు పకడ్బందీ ఏర్పాట్లు



తుళ్లూరు/అమరావతి, మహి న్యూస్, మార్చి 14 : అమరజీవి పొట్టి శ్రీరాముల ప్రాణ త్యాగం వృథా కానివ్వబోమని, ఆంధ్రజాతి కోసం ఆయన చేసిన పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న లక్ష్యంతోనే పొట్టి శ్రీరాముల స్మృతివనం ఏర్పాటుచేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్ సవిత తెలిపారు. పొట్టి శ్రీరాముల 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల అమరజీవి కాంస్య విగ్రహాన్ని అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు సభ్యులు ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. రాజధాని అమరావతిలోని తుళ్లూరు లో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనంలో ఏర్పాటు చేస్తున్న పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహ ఏర్పాటు పనులను మంత్రి సవిత శనివారం పరిశీలించారు. విగ్రహ ఏర్పాటు పనులు ఎంతవరకూ వచ్చాయో అడిగి తెలుసుకున్నారు. ఆదివారం మధ్యాహ్నానికే విగ్రహాన్ని సిద్ధం చేయాలని అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు సభ్యులకు సూచించారు. అనంతరం స్మృతివనం సమీపంలో ఏర్పాటు చేస్తున్న సభ స్థలి ఏర్పాట్లను కూడా పరిశీలించారు. పొట్టి శ్రీరాముల విగ్రహావిష్కరణకు ప్రజలు భారీ ఎత్తున తరలి రానున్నారని, ఏర్పాట్లలో అలసత్వం చూపొద్దని దిశా నిర్దేశం చేశారు. ఎవ్వరికీ ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి సవిత స్పష్టంచేశారు. సాధారణ, వీఐపీ గ్యాలరీల ఏర్పాటుతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడుతూ, రాజధాని అమరావతిలో 6.8 ఎకరాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్టాట్యూ ఆఫ్ సాక్రిఫైస్ నామకరణంతో 58 అడుగుల ఎత్తు మేర ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ విగ్రహాన్ని అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు సభ్యులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అమరజీవి 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు గారి ఆశయాలను, త్యాగాన్ని భవిష్యత్ తరాలకు అందించడమే లక్ష్యంగా స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఈ నెల 16వ తేదీన 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ సహా పలువురు మంత్రులు పాల్గొనబోతున్నారన్నారు. బీసీ ఆత్మ గౌరవం నిలిపేలా కూటమి ప్రభుత్వ పాలన సాగిస్తోందని మంత్రి సవిత స్పష్టం చేశారు.

### రూ.3 లక్షల విరాళాలు

తుళ్లూరులో ఏర్పాటు చేస్తున్న అమరజీవి పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహ ఏర్పాటుకు ముగ్గురు ఆర్యవైశ్య సామాజి వర్గీయులు రూ.లక్ష చొప్పున రూ.3 లక్షలను మంత్రి సవితకు అందజేశారు. విరాళాలు అందజేసని కొత్తూరు గంగాధర్, నాగుబండి ప్రకాశ్ రావు, కె.వెంకటేశ్వరరావును మంత్రి సవిత అభినందించారు. అనంతరం శ్రీమద్భగవద్గీత హ్యాండ్ బుక్ ను మంత్రి సవిత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేశ్, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలకు 'రక్షణ'తో భరోసా




విజయవాడ, మహి న్యూస్, మార్చి 14 : 138 వెనుబడిన తరగతుల కులాల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కల్పించేలా బీసీ రక్షణ చట్టం రూపొందిస్తున్నామని, త్వరలోనే ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. బీసీలను కులం పేరుతో గాని, వృత్తి పేరుతో గాని దూషించినా, సాంఘిక బహిష్కరణలకు పాల్పడినా గాని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత నేతృత్వంలో శనివారం నిర్వహించిన బీసీ రక్షణ చట్టం భేటీలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ పాల్గొన్నారు. మంత్రులు వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, సత్యకుమార్ యాదవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన అన్నీ హామీలను నెరవేరుస్తున్నామని, ఈ నేపథ్యంలో త్వరలోనే బీసీ రక్షణ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నామని తెలిపారు. చట్టం రూప కల్పనకు తుది రూపు ఇవ్వడానికే బీసీ మంత్రులతో కీలక భేటీ నిర్వహించామన్నారు. ఇది వరకే రెండు పర్యాయాలు బీసీ మంత్రులు సమావేశమయ్యామన్నారు. ఇప్పటికే బీసీ చట్టం ముసాయిదా కూడా సిద్ధం చేశామన్నారు. 138 కులాలకు చెందిన బీసీలను కులం పేరుతోగాని, వృత్తి పేరుతో గాని దూషించినా, సాంఘిక, ఆర్థిక బహిష్కరణలు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బీసీల ధన, మాన, ప్రాణాలకు భరోసా కల్పించేలా బీసీ రక్షణ చట్టాన్ని పటిష్టంగా రూపొందిస్తున్నామన్నారు. 15 రకాల వేధింపులకు శిక్షలు రూపొందిస్తున్నామన్నారు. బీసీ మంత్రుల భేటీ వివరాలు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించామన్నారు. దేశంనే తొలిసారిగా ఏపీలో బీసీ రక్షణ చట్టం అమలు చేయబోతున్నామన్నారు. బీసీ రక్షణ చట్టం డ్రాఫ్ట్ పై బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అభిప్రాయాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 5 జోన్లో ఉన్న బీసీ సంఘాలు, ప్రతినిధుల అభిప్రాయాలు కూడా తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించామన్నారు. , త్వరలోనే బీసీ రక్షణ చట్టం అమలు చేయనున్నామని స్పష్టం చేశారు. బీసీలకు గౌరవ ప్రదమైన జీవనం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.బీసీలను అన్ని రంగాల్లో ముందు నిలపాలన్నదే కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు సంకల్పమని మంత్రి సవిత తెలిపారు.

### బీసీల రక్షణమే కూటమి లక్ష్యం : మంత్రులు అచ్చెన్న, కొల్లు రవీంద్ర

అంతకుముందు నిర్వహించిన భేటీలో బీసీ చట్టం రూప కల్పనలో తీసుకున్న జాగ్రత్తలు, నిపుణులు సూచనలు గురించి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ వివరించారు. కేంద్ర అడ్వకేట్ జనరల్, జాతీయ బీసీ కమిషన్ సలహాలు సూచనలను కూడా ఏపీ బీసీ రక్షణ చట్టం రూపకల్పనలో పరిగణలోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు కొల్లు రవీంద్ర, కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, బీసీ చట్టానికి తుదిరూపు ఇచ్చే క్రమంలో రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలతోనూ చర్చించాలన్నారు. ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా బీసీ రక్షణ చట్టం రూపొందించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి మంత్రులు వాసం శెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, సత్య కుమార్ యాదవ్, లా జా యింట్ సెక్రటరీ వెంకటేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున, ఇతర అధికారులు పాల్గొన్నారు. .. వర్చువల్ గా పాల్గొన్న లా జాయింట్ సెక్రటరీ.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



గుంటూరు, మహి న్యూస్, మార్చి 14 : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 16వ తేదీన తుళ్లూరులో పర్యటించనున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ శనివారం ఏర్పాట్లను పరిశీలించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి ఈ కార్యక్రమంలో భాగంగా తుళ్లూరులో ముఖ్యమంత్రి హాజరవుతున్నారు. తుళ్లూరులో ఆర్యవైశ్య ట్రస్టుకు ప్రభుత్వం కేటాయించిన 6.80 ఎకరాల స్థలంలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ముఖ్యమంత్రి ఆర్యవైశ్య ట్రస్ట్ ఏర్పాటు చేసిన 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రారంభిస్తారు. అచ్చట ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని సందర్శిస్తారు. అనంతరం సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ మొత్తం ఏర్పాట్లను పరిశీలించారు.. ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ మరియు ఆర్యవైశ్య ట్రస్ట్ ప్రెసిడెంట్ రూండి రాకేష్ వివరాలను అందిస్తూ పదివేల మంది కార్యక్రమానికి హాజరవుతారన్నారు. 120 రోజుల్లో ప్రస్తుత ఏర్పాట్లు పూర్తి చేశామని



చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, అదనపు ఎస్పీ ఏ టీవీ రవికుమార్, డిఎస్పి మురళీకృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, రహదారులు భవనాలు శాఖ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాసమూర్తి, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, విద్యుత్ శాఖ పర్యవేక్షకు ఇంజనీర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో రాయండి... విజయం మనదే



గుంటూరు, మహి న్యూస్, మార్చి 14 : పది పరీక్షలను ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో రాయండి .... విజయం మనదే అని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఈ నెల 16వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలకు హాజరు అవుతున్న విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపుతూ స్ఫూర్తిదాయక సందేశాన్ని శనివారం విడుదల చేశారు. గుంటూరు జిల్లా నుండి స్టేట్ టాపర్ లుగా ఎక్కువ మంది నిలబడతారని నమ్మకం ఉందన్నారు."మీ భవిష్యత్తు బాగుండాలి" అందుకు పదవ తరగతి మొదటి మెట్టు అని దానిలో అద్భుత ప్రతిభ కనబరచాలని సూచించారు. పరీక్షలు అంటే భయం అవసరం లేదు.. ఆత్మవిశ్వాసం ఉండాలి.. బాగా చదవాలి. ఉత్తీర్ణత సాధించగలమని పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలకు బాగా చదివాను, పరీక్షలు బాగా రాస్తాను, మంచి మార్కులు సాధిస్తాను అనే సంకల్పం ముఖ్యమని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధించారని, ప్రభుత్వ పాఠశాలల్లో ఒత్తిడి లేని ఉత్తమ విద్య పొందారని... బాగా చదవారని.. ర్యాంక్ లు సాధించగలరని నమ్మకం ఉందన్నారు. తల్లిదండ్రులు గర్వపడే విధంగా మీరు సమాజంలో ఉన్నత స్థాయికి చేరాలని జిల్లా కలెక్టర్ ప్రేరణ కల్పించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారు. వారి కష్టాలకు ఫలితం చూపించాలి అని ఆకాక్షించారు. ప్రతి ఒక్కరూ ఆత్మస్థైర్యంతో ఉండాలని ఇప్పటి వరకు చదివిన సబ్జెక్టులను క్షుణ్ణంగా పునఃశ్చరణ చేయాలని సూచించారు. ఎటువంటి భయాందోళనలకు గురికావలసిన అవసరం లేదని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ప్రశాంతంగా పరీక్షలు రాసినప్పుడు మాత్రమే పూర్తి స్థాయిలో పరీక్షలు చక్కగా రాయగలమని అన్నారు. పరీక్షల రోజులలో మరింత ప్రశాంతత పొందాలని చెప్పారు. బాగా చదవలేదని భయం కూడా అవసరం లేదని ప్రశాంత వాతావరణంలో రాయడం వలన వచ్చిన జవాబులు బాగా రాయగలమని అన్నారు. ప్రతి విద్యార్థి ఆత్మస్థైర్యాన్ని నింపుకోవాలని, కృషి, పట్టుదల ఉండాలని, అవి జీవితంలో ఉన్నత స్థాయికి తీసుకు వెళ్తుందని హితబోధ చేశారు. మన జీవితం మన చేతుల్లో ఉందని మనలో సాధించాలనే పట్టుదల ఉంటే సాధించగలమని చెప్పారు. విజయం మనదే... అంటూ శుభాకాంక్షలు తెలిపారు.

RNI : APTEL/25/A0108
# మహి న్యూస్
www.mahinewsindia.com
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com



## తిరుచానూరులో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - ఘనంగా అన్నదానం




తిరుచానూరు,మహి న్యూస్,మార్చి 14 : జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని తిరుచానూరులో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. జనసేన పార్టీ తిరుపతి గ్రామీణ అధ్యక్షులు వెంకట్ రాయల్ నాయకత్వంలో సుమారు 300 మంది భవన నిర్మాణ కార్మికులకు ఈ అన్నదాన సేవను అందించారు.

### సేవా మార్గంలో జనసేన సిద్ధాంతం



ఈ సందర్భంగా తిరుపతి గ్రామీణ అధ్యక్షులు వెంకట్ రాయల్ మాట్లాడుతూ, సమాజంలో కష్టపడి పనిచేసే కార్మికులకు సేవ చేయడం జనసేన పార్టీ సిద్ధాంతాలలో ఒక ముఖ్యమైన అంశమని పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం వంటి పవిత్ర సందర్భాన్ని సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని ఆయన తెలిపారు.

### పవన్ కళ్యాణ్ ఆశయ సాధనే లక్ష్యం

జనసేన పార్టీ స్థాపకులు పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని నిర్వాహకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

### పాల్గొన్న ముఖ్య నాయకులు

ఈ అన్నదాన కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తాపసీ మురళి రెడ్డి, బండ్ల లక్ష్మి పతి, చంద్రమౌళి, ప్రతాప్ రెడ్డి, యుగంధర్, సమార రెడ్డి, చిన్ని, జగన్, సాయి మరియు పెద్ద సంఖ్యలో జనసేన కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## సమాచార సాంకేతిక పదకోశంపై నిపుణుల సమీక్షా సమావేశం ముగింపు

తిరుపతి,మహి న్యూస్,మార్చి 14 : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ మరియు కేంద్ర ఉన్నత విద్యా మంత్రిత్వ శాఖకు చెందిన శాస్త్ర వైజ్ఞానిక పరిభాషా కమీషన్ సంయుక్తంగా నిర్వహించిన త్రిభాషా సమాచార సాంకేతిక పదకోశం - నిపుణుల సలహా సంఘ సమీక్ష సమావేశం నేటితో ముగిసింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ సమావేశంలో పదిమంది నిపుణులు పాల్గొని 2822 సమాచార సాంకేతిక పదాలకు తగిన సమానార్థకాలను ఖరారు చేశారు.



### తెలుగు అధ్యయన శాఖకు దక్కిన గౌరవం

ఈ కార్యక్రమ సమన్వయకర్త తెలుగు అధ్యయన శాఖ ఆచార్య కొలకలూరి మధుజ్యోతి మాట్లాడుతూ ఇటువంటి కీలక కార్యక్రమాన్ని తమ విశ్వవిద్యాలయంలో నిర్వహించేలా రూపకల్పన చేసిన బృందాన్ని అభినందించారు. ముఖ్యంగా తెలుగు అధ్యయన శాఖలో ఈ సమీక్ష జరగడం గర్వకారణమని ఆమె పేర్కొన్నారు.


### త్వరలో ఈ-బుక్ విడుదల

కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రతినిధి దీపక్ కుమార్ మాట్లాడుతూ సమావేశాన్ని అత్యంత సమర్థవంతంగా నిర్వహించిన తెలుగు శాఖను ప్రశంసించారు. ఖరారు చేసిన ఈ 2822 పదాలను త్వరలోనే ఈ-బుక్ రూపంలో అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన వెల్లడించారు.

### పాల్గొన్న నిపుణులు

ఈ సమీక్షా సమావేశంలో ద్రావిడ విశ్వవిద్యాలయం ఆచార్య కేశవమూర్తి, ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ రఘు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ డాక్టర్ భుజంగారెడ్డి, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డాక్టర్ ముత్తు లక్ష్మి, జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం డాక్టర్ నాగలక్ష్మి, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డాక్టర్ సరిత, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డాక్టర్ వై. సుభాషిణి సభ్యులుగా వ్యవహరించారు. వీరితో పాటు డాక్టర్ డి. యువశ్రీ, డాక్టర్ బి. లక్ష్మీ ప్రియ మరియు పీజీ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థినిలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి దంపతులకు
# నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు
### నెమళ్లూరు బుజ్జి,రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాక కార్యదర్శి



శ్రీకాళహస్తి.మహి న్యూస్ మార్చి 14: శనివారం స్థానిక ఊరందురు గ్రామంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి నిర్మించిన నూతన గృహ ప్రవేశానికి రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాక కార్యదర్శి నెమళ్లూరు బుజ్జి హాజరై ఎమ్మెల్యే దంపతులకు శ్రీకాళహస్తి పట్టణంలో ప్రముఖ మోడరన్ పెయింటింగ్ కళాకారుడు మోర్కొండ చంద్రశేఖర్ వేసిన పెయింటింగ్ ను ఎమ్మెల్యే దంపతులకు బహుకరించి నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు పెయింటింగ్ బాగుందని అభినందనలు తెలిపారు.

## అట్టహాసంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జెండా ఆవిష్కరణ చేసిన జిల్లా జనసేన నాయకుడు గుర్రం రఘురామ చౌదరి.

మహి న్యూస్,: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాకం అగరంపల్లె సర్కిల్ నందు స్థానిక జనసేన నాయకులు ఏర్పాటు చేసిన జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ పారిశ్రామికవేత్త జనసేన



నాయకులు గుర్రం రఘురాం చౌదరి గారు మాట్లాడుతూ, పూతలపట్టు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల నుండి వేలాదిమంది జనసైనికులు ర్యాలీగా వచ్చి ఎంతో ఉత్సాహంతో శనివారం ఉదయం 11 గంటలకు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ దాదాపు 13 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల




సంక్షేమం కోసం,రాష్ట్ర అభివృద్ధి కోసం,ఎన్నో ఒడిదుడుకులను, అవమానాలను ఎదుర్కొని,ఎలాంటి అడ్డంకులు వచ్చిన,వెనుకడుగు వేయకుండా రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా జనసేన పార్టీని నడిపిస్తున్నారని, ఆయన బాటలో నడుస్తున్నందుకు మేమందరం చాలా గర్వ పడుతున్నామని,ఆయన నాయకత్వంలో గ్రామ గ్రామాన జనసేన పార్టీ బలోపేతానికి ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటామని తెలిపారు. ఐరాల మండల అధ్యక్షులు కక్కె పురుషోత్తం మాట్లాడుతూ, మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామని,గ్రామ గ్రామాన పార్టీ బలోపేతం కొరకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికుల బైక్ ర్యాలీ, దాదాపు 1000 మందికి అన్నదాన కార్యక్రమం,పార్టీ కార్యకర్తల నృత్యం,వీర మహిళల స్వాగతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య,రాయలసీమ క్యాంపింగ్ కో - ఆర్డినేటర్ పూల ప్రభాకర్,యాదమరి మండల అధ్యక్షులు కుమార్,జిల్లా నాయకులు ఎం.మహేష్ స్వేరో,ఐరాల మండల ఉపాధ్యక్షులు వాసు రాయల్,సీనియర్ నాయకులు యోగరాజ్,రాజ్ కుమార్,జిల్లా నాయకులు నానబాల లోకేష్ రాయల్,బంగారుపాల్యం మండల



ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, తవణంపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్,దుడుకూరు వెంకటేశ్వర్లు,కిరణ్ కుమార్, వేముల పవన్,చంద్రబాబు నాయుడు,వినోద్ నాయకర్, పి.ఎస్.పి.కే .ప్రశాంత్,ఐటీ కో- ఆర్డినేటర్ అశోక్,నవీన్ రాయల్,వినయ్ రాయల్, యువరాజ్ స్వేరో,కిషోర్ కుమార్,కిషోర్ రాయల్,పూలహరి,ఆవుల శాంతమూర్తి, రెడ్డప్ప,నవీన్ కుమార్, 19గని,గుణ,పవన్ కుమార్ పూతలపట్టు నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి జన సైనికులు,జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు భారీ స్థాయిలోఎంతో ఉత్సాహంతో అధిక జన సమూహంతో పాల్గొన్నారు.

## గ్యాస్ సరఫరా పై సందేహం ఉన్న యెడల జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08572-242734 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చును

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ .రాజేంద్రన్

చిత్తూరు, మహి న్యూస్, మార్చి 14: గ్యాస్ సరఫరా పై సందేహం ఉన్న యెడల జిల్లా కలెక్టర్ కార్యాలయం నందుకంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08572-242734 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చును అని జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ .రాజేంద్రన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

### ప్రకటనలోని సారాంశం క్రింది విధంగా ఉన్నది

జిల్లా ప్రజలకు జిల్లా సంయుక్త కలెక్టర్ వారి ఆదేశాల పై జిల్లా పౌరసరఫరాల అధికారి వారు తెలియజేయునది ఏమనగా చిత్తూరు జిల్లాలో గ్యాస్ ఏజెన్సీల ద్వారా గ్యాస్ వినియోగదారులకు డొమెస్టిక్ సిలిండర్లు సాధారణంగానే సరఫరా కొనసాగుతుందని ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేయడమైనది మరియు గ్యాస్ సరఫరా పై ఎప్పటి కప్పుడు సమాచారం తెలుసుకొనుటకు చిత్తూరు కలెక్టరేట్ కార్యాలయం నందుకంట్రోల్ రూమ్ అన్ని పని దీనములో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు సంప్రదించవచ్చును మరియు జిల్లాలో వినియోగదారులకు తగిన విదముగా గ్యాస్ నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవటం జరిగినది మరియు ప్రతి ఏజెన్సీ నందు తహశీల్దార్ ను గ్యాస్ సరఫరా పై పరవేక్షణ కొరకు నియమించటం జరిగినది. కావున ఎవ్వరూ తొందరపడి వెంటవెంటనే గ్యాస్ రెఫిల్లింగ్ కొరకు బుకింగ్ చేసుకోవద్దని వద్దంతలు నమ్మవద్దని తెలిపారు. వినియోగదారులు గ్యాస్ బిల్లు లో ఉన్న ధర మాత్రమే డెలివరి బాయ్ కి చెల్లించాలని ఏ విదమైన అదనపు రుసుము చెల్లించనవసరం లేదు ఎవ్వరైన ఎక్కువ మొత్తం డిమాండ్ చేసిన యెడల పిర్యాదు చేయవచ్చు అని తెలిపియున్నారు. గ్యాస్ సిలిండర్ అక్రముగా నిల్వ చేసి కృతిమ కొరత సృష్టించే వ్యక్తులు సంస్థలపైన మరియు డొమెస్టిక్ సిలిండర్ వాణిజ్య అవసరాల వినియోగించే సంస్థలపైన కేసులు నమోదు చేయటం జరుగుతుందని తెలిపారు. ఏజెన్సీ యజమానులు వినియోగదారులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా నిండు సిలిండర్లు సరఫరా చేయవలయునని పై ప్రకటనలో తెలిపారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం: జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్ కుమార్

తిరుపతి,మహి న్యూస్,మార్చి 14 : జిల్లా వ్యాప్తంగా మార్చి 16 నుండి ఏప్రిల్ 1 వరకు నిర్వహించబడనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్ కుమార్ తెలిపారు. గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ఈ పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతాయి.




### పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల వివరాలు

ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా మొత్తం 31,334 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో 29,165 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా, 1,178 మంది సప్లిమెంటరీ మరియు 991 మంది ఎపిఓఎస్ఎస్ విద్యార్థులు ఉన్నారు. డివిజన్ల వారీగా చూస్తే తిరుపతి డివిజన్ నుండి అత్యధికంగా 12,271 మంది, గూడూరు నుండి 9,217 మంది, పుత్తూరు నుండి 7,309 మంది మరియు రైల్వే కోడూరు నుండి 2,537 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

### పరీక్షా కేంద్రాలు మరియు పటిష్ట యంత్రాంగం

జిల్లాలోని 165 పరీక్షా కేంద్రాలలో పరీక్షల నిర్వహణకు 179 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 179 మంది డిపార్ట్మెంటల్ అధికారులు మరియు 1,435 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. పరీక్షల పారదర్శకత కోసం 10 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 30 సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు. అన్ని కేంద్రాలను "నో సెల్‌ఫోన్ జోన్"గా ప్రకటించడమే కాకుండా, 8 సమస్యాత్మక కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పరీక్షల సమయంలో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ షాపులను తాత్కాలికంగా మూసివేయాలని ఆదేశించారు.


### విద్యార్థులకు ప్రత్యేక సదుపాయాలు

పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ చూపించి ఏపిఎస్ఆర్టిసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. హాల్ టికెట్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా పరీక్షా కేంద్రానికి చేరుకునే మార్గాన్ని సులభంగా తెలుసుకోవచ్చని డీఈఓ తెలిపారు. విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన సూచించారు. ఏదైనా సమస్య తలెత్తితే జిల్లా విద్యాశాఖ కంట్రోల్ రూమ్ నెంబర్ 7842641323 ను సంప్రదించవచ్చు.

## శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం మూడవ వార్షికోత్సవంలో భాగంగా గణపతి పూజ, దేవతాభిషేకం, రుద్రాభిషేక పూజలు



చిత్తూరు జిల్లా/ యాదమరి మార్చి14.మహి న్యూస్,: చిత్తూరు జిల్లా యాదమరి మండలం లో శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం నందు మూడో వార్షికోత్సవ కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించుచున్నారు. 14-03-2026వ తేదీ నుండి18-03-2026వ తేదీ వరకు బ్రహ్మోత్సవములు మహా అభిషేకములు ఉత్సవములు జరుగునని రజక కులస్తులు తెలిపారు. శనివారం జరిగిన కార్యక్రమంలో తవణంపల్లి మండలం తెల్లగుండ్లపల్లి కి చెందిన కే.రాణమ్మ అశోక్ వారి కుమారుడు రాజేష్ వారి ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజ, దేవతాభిషేకం, రుద్రాభిషేకం, రుద్ర హోమములు విశేష అలంకరణ పూర్ణాహుతి కలశాభిషేకం శనివారం ఉదయం ఎనిమిది గంటలకు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు భక్తులకు ఏర్పాటు చేశారు. ఆలయ దర్శనానికి వచ్చే భక్తులు భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయాన్ని దర్శించి వారి మ్రొక్కుబడులను తీర్చుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 18వ తేదీ బుధవారం వరకు నిర్వహించే ఈ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు సి.రవి, కె.భక్తవత్సలం, సప్లయర్స్ మురగయ్య, నాగరాజు తెలిపారు





## రాష్ట్రంలో ఎక్కడా వంటగ్యాస్ సమస్య లేదు-వినియోగదారులు ఆందోళన చెందవద్దు

అమరావతి, మహి న్యూస్, మార్చి 14: రాష్ట్రంలో ప్రస్తుతం ఎలాంటి వంట గ్యాస్ కొరత లేదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమీషనర్ సౌరవ్ గౌర్ స్పష్టం చేశారు. 17వేల 962 మెట్రిక్ టన్నుల స్టాక్ అందుబాటులో ఉన్నట్టు తెలిపారు.గ్యాస్ సరఫరాపై జిల్లా కలెక్టర్లు,ఎంఎల్ఏలకు ఒక కమ్యునికేషన్ ప్రణాళికను విడుదల చేశారు.దాని ప్రకారం తప్పుడు సమాచారం వల్ల ఆందోళనతో బుకింగ్‌లు, నిల్వలను నివారించేలా చూడాలన్నారు. జిల్లా స్థాయిలో ప్రజా ప్రతినిధులు మరియు మీడియాకు ఎప్పటి కప్పుడు ఖచ్చితమైన తాజా సమాచారాన్ని అందించాలని సూచించారు. ఎంఎల్ఏలు కలెక్టర్లు సరఫరాలు సాధారణం ఆంధ్రప్రదేశ్ అంతటా దేశీయ వినియోగదారులకు ఎల్పీజీ సరఫరా కొనసాగుతోందని ఎప్పటి కప్పుడు తెలియజేయాలని చెప్పారు. సోషల్ మీడియా పుకార్ల కారణంగా రీఫిల్ బుకింగ్‌లు తాత్కాలికంగా పెరిగాయి, అయితే డెలివరీలు ఫిఫో (ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్) క్రమంలో కొనసాగుతున్నాయని తెలిపారు. దేశీయ వినియోగదారులకు ప్రాధాన్యత ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (ఐఓసీఎల్, ఎచ్పీసీఎల్, బీపీసీఎల్) గృహ ఎల్పీజీ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తున్నాయని పేర్కొన్నారు. దేశీయ లభ్యతను నిర్ధారించడానికి పారిశ్రామిక మరియు బల్క్ ఎల్పీజీ సరఫరాలపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు ఓఎంసీ రోజువారీగా సరఫరాను పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు. వినియోగదారులు భయాందోళన బుకింగ్‌లను నివారించాలని సూచించారు.వినియోగదారులు అవసరమైనప్పుడు మాత్రమే సిలిండర్లను బుక్ చేసుకోవాలని తెలియజేయాలని సూచించారు. అదే విధంగా ఎంఎల్ఏలు వారి వారి నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున తెలియజేయాలని చెప్పారు. జిల్లా కలెక్టర్లు ఎల్పీజీ పంపిణీదారులతో రోజువారీ సమీక్షలు నిర్వహించి ఎప్పటి కప్పుడు తాజా సమాచారాన్ని , జిల్లా సమాచార శాఖ అధికారులు ద్వారా మీడియాకు వివరించాలని సూచించారు. జిల్లా కంట్రోల్ రూమ్‌లు ద్వారా పంపిణీదారుల వారీగా స్టాక్‌ను ట్రాక్ చేయాలని, వినియోగదారుల ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని కమీషనర్ సౌరవ్ గౌర్ స్పష్టం చేశారు. అందరు ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్లు తప్పని సరిగా ఆయా కేంద్రాల వద్ద కరెంట్ స్టాక్, పెండింగ్ బుకింగ్స్, ఎక్స్పెక్టెడ్ డెలివరీ ఆఫ్ టైంలైన్స్ పై డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు.అదే విధంగా ఆర్డీవో లు, తహసిల్దార్లు ఎల్పిజి ఏజెన్సీలను తరచు సందర్శించాలని ఆదేశించారు. జిల్లాలో ఎల్పీజీ సరఫరా సాధారణంగా ఉంది మరియు తగినంత స్టాక్ అందుబాటులో ఉందని ఆయిల్ కంపెనీలు క్రమం తప్పకుండా సిలిండర్ డెలివరీని నిర్ధారిస్తున్నాయని సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న పుకార్లను నమ్మవద్దని పౌరులకు ఎప్పటి కప్పుడు విజ్ఞప్తి చేయాలని సౌరవ్ గౌర్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఆసుపత్రులు,చిన్న చిన్న హోటళ్ళు,బడ్డీ షాపులపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్లు జిల్లాలో ఎల్పిజి స్టాక్ పొజిషన్, పెండింగ్ రీఫిల్ డబుకింగ్స్,డిస్ట్రిబ్యూటర్ కంప్లైంట్లు, ఆసుపత్రులు, సంస్థలకు సరఫరా,ఎక్కడైనా శాంతి భద్రతలు సమస్యలు తలెత్తిన వంటి అంశాలపై ప్రతి రోజు ఉ.10గం.లకు సా.6గం.ల కు రెండు పర్యాయాలు డైలీ నివేదికలు సమర్పించాలని స్పష్టం సౌరవ్ గౌర్ చేశారు. ఆర్టీజిఎస్ ద్వారా ఎప్పటికప్పుడు ఎల్పీజీ కొరతపై వచ్చే పుకార్లను పర్యవేక్షించి వాస్తవ తనిఖీలు (ఫాక్ట్ చెక్స్) జారీ చేయాలని సూచించారు. సిలిండర్ డెలివరీ కార్యకలాపాల ఫోటోలు/వీడియోలను షేర్ చేయాలని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అంతటా ఎల్పీజీ సరఫరా సాధారణంగా ఉందని బాట్లింగ్ ప్లాంట్లు పని చేస్తున్నాయని, సరఫరా సజావుగా సాగుతోందని పుకార్ల వల్ల పెరిగిన బుకింగ్‌ల కారణంగా తాత్కాలిక జాప్యాలు జరగవచ్చని వినియోగదారులు భయాందోళనతో బుకింగ్స్ చేయవద్దని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమీషనర్ సౌరవ్ గౌర్ విజ్ఞప్తి చేశారు.

## మార్చి 15న జరిగే ఎఫ్ఎల్ఎన్ఏ పరీక్షను విజయవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల, మహి న్యూస్, మార్చి 14:- అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా మార్చి 15న నిర్వహించబడనున్న "ప్రాథమిక చదువు మరియు సంఖ్యా నైపుణ్యాల అంచనా పరీక్ష" ను జిల్లావ్యాప్తంగా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా మరియు మండల స్థాయి అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,62,235 మంది అభ్యాసకులను ప్రత్యేక యాప్ ద్వారా నమోదు చేసినట్లు తెలిపారు. వీరి కోసం జిల్లాలో 1,368 పరీక్షా కేంద్రాలను గుర్తించగా, ప్రాథమిక పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి కేంద్రంలో ఇన్విజిలేటర్లుగా అంగన్వాడీ టీచర్లు మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను నియమించినట్లు వెల్లడించారు. ఈ పరీక్ష మార్చి 15న ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించబడుతుందని, అభ్యాసకులు తమకు అనుకూలమైన సమయంలో పరీక్షకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో మంచినీటి సదుపాయం, శానిటేషన్ వంటి మౌలిక వసతులను తప్పనిసరిగా కల్పించాలని అధికారులను ఆదేశించారు. పొదుపు సంఘాలు, శ్రామిక సంఘాల ద్వారా ప్రతి



అభ్యసకునికి పరీక్షపై విస్తృతంగా అవగాహన కల్పించి, అందరూ తప్పనిసరిగా పరీక్షకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపీడీవోలు, ఏపీఎంలు మరియు ఇతర సంబంధిత అధికారులు సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్ష అనంతరం సమాధాన పత్రాలను సరిచేసి అవార్డ్ షీట్లలో మార్కులు నమోదు చేసి, వాటిని వెల్ఫేర్ అసిస్టెంట్లకు అందజేసి సంబంధిత యాప్‌లో అప్లోడ్ చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. పరీక్షలో చదవడం, రాయడం, లెక్కలు అనే మూడు విభాగాల్లో ప్రతి ఒక్కటికి 50 మార్కులు చొప్పున మొత్తం 150 మార్కులు ఉంటాయని తెలిపారు. ప్రతి విభాగంలో కనీసం 17 మార్కులు సాధించిన అభ్యాసకులను ఉత్తీర్ణులుగా పరిగణిస్తారని, అదనంగా 5 గ్రేస్ మార్కులు కూడా వర్తిస్తాయని వివరించారు. అన్ని మండలాలకు నియమించిన స్పెషల్ ఆఫీసర్లు మార్చి 15న ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు తమ మండలాల్లో ఉండి పరీక్షా కేంద్రాలను పర్యవేక్షిస్తూ, అభ్యసకులు అందరూ పరీక్ష రాసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్, జడ్పీ సీఈఓ, డీఆర్‌డీఏ పీడీ, డ్వామా పీడీ, మెప్మా పీడీ, ఐసీడీఎస్ పీడీ, డీఈఓ, డిప్యూటీ సీఈఓ, డీపీఓ, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీఎంలు, ఏపీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సీఎంఎంలు మరియు వయోజన విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com


# 'ట్రేడ్' రుసుముల వసూళ్ల ముమ్మరం చేయండి

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

## పాత రుసుములు యథాతథమని ప్రచారం చేయండి

## మార్చి 31 నాటికి పూర్తి బకాయిలను రాబట్టాలి



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 14: కర్నూలు నగరంలోని వ్యాపారస్తులు తమ ట్రేడ్ లైసెన్స్‌లను పాత రుసుముల ప్రకారమే రెన్యువల్ చేసుకునే అవకాశం కల్పించిన నేపథ్యంలో ట్రేడ్ లైసెన్స్ రుసుముల వసూళ్లను ముమ్మరం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు.శనివారం పారిశుద్ధ్య తనిఖీదారులు, కార్యదర్శులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ట్రేడ్ లైసెన్స్ రుసుముల పెంపుదలను నిలిపివేయాలని గత నెల 6న మంత్రి టీజీ భరత్ ఆదేశించారని, అందుకు అనుగుణంగా కర్నూలు నగరపాలక సంస్థ ప్రభుత్వం దృష్టికి విషయం తీసుకువెళ్లినట్లు తెలిపారు.అనంతరం పరిపాలన అనుమతులు, సాంకేతిక సమస్యలను అధిగమించి పాత ధరలను యథాతథంగా వసూలు చేసేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు.ఈ నెల 31వ తేదీ వరకు గడువు ఉంటుందని, అనంతరం అపరాధ రుసుముతో చెల్లించాల్సి ఉంటుందని కమిషనర్ పేర్కొన్నారు. మొండి వ్యాపారస్తుల వద్దకు వెళ్లి బకాయిలను వసూలు చేయాలని సూచించారు.బకాయిదారులు స్వచ్ఛందంగా రుసుములు చెల్లించాలని కమిషనర్ కోరారు.కాన్ఫరెన్స్‌లో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్రపు డెక్కల నివారణకు ప్రత్యేక డ్రైవ్

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

## నదుల్లో లార్విసైడ్ ఆయిల్, హైపో ద్రావణం పిచికారీ



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 14: నగర పరిధిలో ఉన్న నదుల్లో గుర్రపు డెక్కల నివారణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు.శనివారం ఆయన సంకల్‌బాగ్ సమీపంలోని తుంగభద్ర నదిలో శుభ్రత పనులు, లార్విసైడ్ ఆయిల్ పిచికారీ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర పరిధిలో తుంగభద్ర, హంద్రీ, కేసీ కెనాల్ నదులు ఉన్నాయని, నదుల్లో పిచ్చి మొక్కలు, చెత్త పేరుకుపోయి రోగకారక దోమలు పెరగడానికి అనుకూల పరిస్థితులు ఉన్న ప్రదేశాల్లో ముందుగా శుభ్రత పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. అనంతరం గుర్రపు డెక్కల నివారణకు డ్రోన్ సహాయంతో లార్విసైడ్ ఆయిల్ పిచికారీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం హైపో ద్రావణాన్ని పిచికారీ చేస్తున్నట్లు వివరించారు. పది మంది సిబ్బంది, నాలుగు తెప్పలు, ఒక డ్రోన్ సహాయంతో ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని, రెండు వారాల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని కమిషనర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, డిఈఈ శ్రీనివాసన్, ఎంటమాలజిస్ట్ వెంకటేశ్వర్లు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో కళాక్షేత్రం ఏర్పాటు చేయాలి

## ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 14: ఒకప్పటి ఆంధ్ర రాష్ట్ర రాజధాని రాయలసీమ ముఖ ద్వారమైన కర్నూలు జిల్లా కేంద్రంలో కళాకారులకు ఉపయోగపడే విధంగా కళాక్షేత్రం ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు.శనివారం సిఆర్ భవన్ నందు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నగర ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ కలలకు రాయలసీమ పుట్టినిల్లుని ప్రజా సమస్యల పైన కళాకారులు ఈ గడ్డ నుండే గళం విప్పి ప్రజల పక్షాన నిలిచారని ఆయన కొనియాడారు అలాంటి కర్నూలు జిల్లాలో ఇప్పటివరకు ప్రభుత్వ ఆధ్వర్యంలో కళాక్షేత్రం లేకపోవడం బాధాకరమన్నారు.1994లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి హయాంలో కళాక్షేత్రం కోసం శంకుస్థాపన చేయడం జరిగిందని అయితే ఇంతవరకు పాలకుల నిర్లక్ష్యం వల్ల అది కార్యరూపం దాల్చలేదని ఆయన మండిపడ్డారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి కళాక్షేత్రం ఏర్పాటు కోసం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పేద కళాకారులకు పింఛన్ ఇవ్వడంతో పాటు గుర్తింపు కార్డులు మంజూరు చేసి వారికి ఇండ్ల స్థలాలు ఇచ్చి గృహ నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16వ తేదీన కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున కళాకారులతో ఆందోళన నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ ఆందోళన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్ర నాయక్ పాల్గొంటున్నారని, కావున ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో కళాకారులు పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు శ్రీనివాసులు, డప్పు మాణిక్యం, మల్లికార్జున, మునెమ్మ, చందు, రాజశేఖర్, శేషు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో

# ప్రాథమిక తరగతులు ఉదయం నిర్వహించాలి:ఆప్టా



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 14: ఈ నెల 16 వ తేదీ సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు నిర్వహించ బడే పరీక్షా కేంద్రాల్లో తరగతులు మధ్యాహ్నం ఒంటి గంటల నుండి సాయంత్రం 5 వరకు నిర్వహించామని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.కానీ మధ్యాహ్నం ఒంటి గంట సమయం లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది ఆ సమయం లో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అనగా 1 నుండి 5 పిల్లలు ఎండ తీవ్రత భరించడం చాలా కష్టం. కాబట్టి పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో ప్రాథమిక పాఠశాల యొక్క తరగతులను ఉదయం నిర్వహించాలి, గతంలో అధికారులు పరీక్షా కేంద్రాల్లో ఉదయం పూట నిర్వహించారు అని ఏ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) రాష్ట్ర అధ్యక్షుడు ప్రకాష్ రావు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం జి మెహది పాఠశాల విద్యా శాఖ అధికారులను లేఖ పూర్వకంగా కోరటం జరిగిందన్నారు.

# అహోబిల మఠం నూతన సీఏఓ వేణుగోపాల స్వామిని

# కలిసిన నంద్యాల మార్కెట్ ప్రసాద్



నంద్యాల మహి న్యూస్ మార్చి మార్చి 14: శ్రీ అహోబిలం మఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ ఆదేశానుసారం అహోబిలం మఠం నూతన ముఖ్య కార్యనిర్వహణాధికారిగా (సీఏఓ) బాధ్యతలు స్వీకరించిన కేపీ వేణుగోపాలన్ (కేపీ రమేష్) స్వామిని నంద్యాల పట్టణానికి చెందిన ప్రముఖుడు మార్కెట్ ప్రసాద్ శనివారం గౌరవపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన స్వామివారికి మార్కెట్ ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేసి, శాలువా సమర్పించి సత్కరించారు. అహోబిలం మఠం ఆధ్వర్యంలో జరుగుతున్న ఆధ్యాత్మిక, ధార్మిక సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు మఠం అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. అహోబిలం మఠం వైభవం దేశవ్యాప్తంగా మరింత విస్తరించాలని, మఠం చేపడుతున్న సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మార్కెట్ ప్రసాద్ తెలిపారు. స్వామివారిని మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఆధ్యాత్మిక అంశాలపై వారు పరస్పరం చర్చించుకున్నారు.

# సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్త కు జనసేన అండ

## స్థానిక సంస్థల ఎన్నికలకు జన సైనికులు సిద్ధంగా ఉండాలి

## జనసేన పతాకాన్ని ఎగరవేసిన చింతా సురేష్ బాబు



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 14: జనసేన పార్టీ ఆవిర్భవించి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం కర్నూల్ నగరం బిర్లా కాంపౌండ్ జనసేన పార్టీ



కార్యాలయం ముందు జనసేన పార్టీ పతాకాన్ని జనసేన ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు ఎగురవేశారు.అనంతరం పాణ్యం నియోజకవర్గ పరిధిలో నంద్యాల చెక్ పోస్ట్ సమీపాన మెగా సిరి ఫంక్షన్ హాల్ నందు జనసేన పార్టీ ఆవిర్భావ సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో నిలబడ్డాం 2019లో బలపడ్డాం 2024లో ప్రతి జన



సైనికుడు శక్తికి మించి పనిచేసి ఎన్డీఏ కూటమి అభ్యర్థులని గెలిపించుకున్నామని ఇదే శక్తితో క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేయించాలని అలానే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తులో భాగంగా వచ్చే స్థానాల్లో నిలబడిన అభ్యర్థులను 100కు 100 శాతం గెలిపించాలని కోరారు.జనసేన పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి ఒక్క కార్యకర్త కుటుంబానికి పవన్ కళ్యాణ్ అండగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పి.బి.వి సుబ్బయ్య, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ల మంజునాథ్, జనసేన వివిధ నియోజకవర్గాల సమన్వయకర్తలు హర్షద్, నల్లమల్ల రవికుమార్, చిప్పగిరి రాజశేఖర్, కోడుమూరు నియోజకవర్గ నాయకులు సంధ్యా విక్రమ్ కుమార్ ,జనసేన వీర మహిళ ప్రాంతీయ కమిటీ కోఆర్డినేటర్ హసీనా బేగం, షబ్బీర్, బజారి, జగదీష్, ధరణి మోహన్, సుధాకర్, సుమలత, అనిత, చంద్రమోహన్, రవికుమార్, ఎల్లప్ప, ఉషారాణి, ఝాన్సీ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి





కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి14: కర్నూలు మండలం పసుపుల రోడ్డు నందు శ్రీ చైతన్య కాలేజీ పక్కల మసీదులో ముస్లిం పెద్దల ఆహ్వానం మేరకు పవిత్ర రంజాన్ మాసం ఇఫ్తార్ విందులో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఈరోజుకీ ఉపవాస విరమణ చేసి రంజాన్ మాసం యొక్క ఆధ్యాత్మికత, సౌహార్దత గురించి మాట్లాడారు.అన్ని మతాల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం సమాజానికి ఎంతో అవసరమని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. ముస్లిం పెద్దలు, యువత ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ని సాదరంగా ఆహ్వానించి ఇఫ్తార్ విందులో పాల్గొనడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ముస్లిం పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో గ్యాస్ సిలిండర్ ల కొరత లేదు

## గ్యాస్ కు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే

## 1967 నంబర్‌కు ఫోన్ చేయండి

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, మహి న్యూస్, మార్చి 14:- జిల్లాలో ఎటువంటి గ్యాస్ సిలిండర్ ల కొరత లేదని, గ్యాస్ సరఫరా కు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే 1967 నంబర్‌కు ఫోన్ చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఎల్పీజీ సిలిండర్లు సక్రమంగా సరఫరా అయ్యేలా పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఒక టాస్క్ ఫోర్స్ టీమ్‌ను కూడా ఏర్పాటు చేశామని, హోటళ్లలో అనధికారికంగా వాడుతున్న డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నామని కలెక్టర్ వివరించారు.

# పనితీరు మెరుగుపరుచుకుని జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలి

నంద్యాల, మహి న్యూస్, మార్చి 14:- జిల్లా సమగ్ర అభివృద్ధి సాధనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనితీరును మరింత మెరుగుపరచుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సానుకూలత, ముఖ్య అభివృద్ధి సూచికలు, నియోజకవర్గాల ప్రత్యేక సమస్యలపై జిల్లాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.



### జిల్లా ర్యాంకింగ్‌లో ముందంజ

రాష్ట్రంలోని 28 జిల్లాలను పనితీరు ఆధారంగా నాలుగు వర్గాలుగా విభజించగా, నంద్యాల జిల్లా కాంపోజిట్ ర్యాంకింగ్‌లో 6వ స్థానంలో నిలిచి "లీడర్స్" కేటగిరీలో స్థానం సంపాదించడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా పురోగతిని మరింత వేగవంతం చేసి రాబోయే సమీక్షలలో ఇంకా మెరుగైన స్థానాన్ని సాధించేలా అన్ని శాఖలు కృషి చేయాలని సూచించారు.

### జిల్లా ఆర్థిక వృద్ధికి ప్రణాళికలు

రాష్ట్ర స్థాయి ఆర్థిక వృద్ధిలో నంద్యాల జిల్లా వాటాను పెంచేందుకు వివిధ రంగాల్లో సమగ్ర ప్రణాళికలు అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. గతంలో జిడిపి సహకారంలో 22వ స్థానంలో ఉన్న జిల్లా ప్రస్తుతం 18వ స్థానానికి చేరుకోవడం ప్రగతిని సూచిస్తుందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో జిల్లా ఆర్థిక వృద్ధిని మరింత పెంచే లక్ష్యంతో కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు.

### వ్యవసాయ రంగంలో గణనీయమైన పురోగతి

జిల్లాలో వ్యవసాయ రంగంలో సానుకూల పురోగతి నమోదైందని కలెక్టర్ వివరించారు. వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయం గత ఏడాది రూ.4,400 కోట్ల నుండి ఈ ఏడాది సుమారు రూ.7,500 కోట్లకు పెరిగినట్లు తెలిపారు. సాగు విస్తీర్ణం కూడా గణనీయంగా పెరగడంతో పాటు బీడు భూములను సాగులోకి తీసుకురావడం మరియు ద్విపంట సాగు ప్రోత్సాహం వంటి చర్యలు ఈ వృద్ధికి దోహదపడ్డాయని చెప్పారు.

### ఉద్యానవన రంగం అభివృద్ధి

ఉద్యానవన (హార్టికల్చర్) రంగం జిల్లాకు ముఖ్య ఆదాయ వనరుగా మారిందని, ప్రస్తుతం ఈ రంగం ద్వారా సుమారు రూ.7,000 కోట్ల ఆదాయం లభిస్తున్నట్లు తెలిపారు. రైతులకు అధిక లాభదాయక పంటలు, ఆధునిక సాగు విధానాలు మరియు విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి సారించి ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు.

### ప్రజా సేవల నాణ్యతకు ప్రాధాన్యం

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు ప్రజలకు సులభంగా చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా పెన్షన్లు, రేషన్ పంపిణీ, సంక్షేమ సేవలు మరియు ప్రజా సేవల అమలులో పారదర్శకత, సమయపాలన, మర్యాదపూర్వక సేవలు అందించడంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

### ప్రజా సౌకర్యాల మెరుగుదల

రవాణా, రోడ్లు, ప్రజా రవాణా సదుపాయాలు, పౌరసరఫరాలు, అన్న క్యాంటీన్లు వంటి సేవల్లో సమయపాలన, పరిశుభ్రత మరియు సేవా నాణ్యతను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు అందించే సేవలు సమర్థవంతంగా ఉండేలా శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వంలోని 33 శాఖల పనితీరుపై ప్రజల అభిప్రాయాలను సేకరించినప్పుడు కొన్ని శాఖల్లో ప్రజల సంతృప్తి కేవలం 35 శాతం మాత్రమే వుందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అందిన గూగుల్ షీట్‌లో టాప్ 10 ఉత్తమ మరియు అత్యల్ప పనితీరు కనబరుస్తున్న శాఖల వివరాలు నమోదు చేయాలని సూచించారు. అలాగే మీ= భరోసా కింద జిల్లాలో సుమారు 2,16,000 మంది లబ్ధిదారులకు ప్రతి నెల దాదాపు రూ.100 కోట్ల మేర పెన్షన్లు పంపిణీ చేస్తున్నప్పటికీ, ప్రజల నుంచి 91 శాతం మాత్రమే సానుకూల స్పందన వస్తోందన్నారు. లోపాలను సరిదిద్ది ప్రజల సంతృప్తిని 98 శాతం పైగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో సుమారు 90 శాతం మంది మాత్రమే రేషన్ తీసుకుంటున్నారని, మిగిలిన 10 శాతం మంది ఎందుకు రేషన్ పొందడం లేదో క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వలస వెళ్లిన వారు గుంటూరు వంటి ఇతర ప్రాంతాల్లో రేషన్ పొందే సౌకర్యం ఉన్నప్పటికీ, జిల్లాలో పంపిణీ శాతం తక్కువగా ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం రేషన్ పంపిణీపై ప్రజల సంతృప్తి స్థాయి 84 శాతం మాత్రమే ఉందన్నారు. ఏపీఎస్ఆర్టిసి సేవల పనితీరును 90 శాతం కంటే ఎక్కువ స్థాయికి తీసుకువెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని రీజినల్ మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు. అన్న క్యాంటీన్ల విషయంలో సమయపాలన, పరిశుభ్రత, వేడి ఆహారం వడ్డించడం వంటి అంశాలు సానుకూలంగా ఉన్నప్పటికీ, నంద్యాలలో సెంట్రలైజ్డ్ కిచెన్ లేకపోవడంతో కర్నూలు లేదా కడప నుంచి ఆహారం రావడం వల్ల కొన్నిసార్లు వేడి తగ్గిపోవడం, వడ్డనలో ఆలస్యం జరుగుతున్నట్లు తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో క్యాంటీన్ల స్థలాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని సూచించారు. కేవలం రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో ఫీడ్‌బ్యాక్ రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా తక్కువ రేటింగ్ ఉన్న మొదటి 10 విభాగాలు (బాటమ్-10) మరియు 75 శాతం కంటే తక్కువ రేటింగ్ పొందిన శాఖలను గుర్తించి వాటి పనితీరును మెరుగుపరచాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏపీఎస్ఆర్టిసి బస్ స్టేషన్లు, ఆర్ఓఆర్ సర్వే, పాట్‌హోల్స్, ట్రాన్స్‌పోర్ట్ ట్యాక్స్, వాహనం, యూరియా, ఇసుక, ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ మరియు సారథి సేవలు ఉన్నట్లు తెలిపారు. అలాగే మైనారిటీ వెల్ఫేర్, టెంపుల్ సర్వీసెస్, ఏపీ ఎండోమెంట్స్, బీసీ వెల్ఫేర్ హాస్టల్స్, శానిటేషన్ (ఎంఏ ఒ యూడీ), కాలేజియేట్ ఎడ్యుకేషన్, హౌసింగ్, రిజిస్ట్రేషన్స్ మరియు ప్రభుత్వ ఆసుపత్రులు కూడా తక్కువ పనితీరు కనబరుస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. తక్కువ రేటింగ్ పొందిన అన్ని శాఖలు తమ పనితీరును మెరుగుపరచి ప్రజల నుంచి సానుకూల స్పందన పొందేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

### విద్య మరియు సామాజిక రంగాలపై దృష్టి

పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, ఉపాధ్యాయుల హాజరు, బోధన నాణ్యత, విద్యార్థుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సూచించారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు మరియు ఇతర విద్యాసంస్థల్లో విద్యార్థుల అభ్యాస పురోగతిని తల్లిదండ్రులకు సమయానుకూలంగా తెలియజేయాలని తెలిపారు.

### శాఖల పనితీరు విశ్లేషణ

జిల్లాలోని వివిధ శాఖల పనితీరును కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల ఆధారంగా విశ్లేషించి గ్రేడింగ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మంచి పనితీరు కనబరుస్తున్న శాఖలను అభినందిస్తూ, ఇతర శాఖలు కూడా ఉత్తమ ప్రమాణాలను సాధించేలా కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని 50 శాఖల పనితీరును విశ్లేషించి వాటికి గ్రేడింగ్ ఇచ్చారని... సహకార, అటవీ మరియు ఆహార శుద్ధి శాఖలు అత్యల్ప పనితీరుతో 'ఇ' గ్రేడ్‌లో నిలిచాయన్నారు. మత్స్యశాఖ, సెకండరీ హెల్త్ మరియు పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ శాఖలు 'డీ' గ్రేడ్‌లో ఉన్నాయని... మార్కెటింగ్, పశుసంవర్ధక, ఇంధన, ఇంటర్మీడియట్ విద్య, పౌరసరఫరాలు, ఫైనాన్స్, మైన్స్ అండ్ జియాలజీ, స్వచ్ఛాంధ్ర, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్, సాంకేతిక విద్య మరియు సాంఘిక సంక్షేమ శాఖలు 'సా' మరియు 'సాం' గ్రేడ్‌లలో నిలిచాయని కలెక్టర్ తెలిపారు.

### డేటా ఆధారిత పరిపాలన

పనితీరు అంచనాలకు సంబంధించిన మాస, త్రైమాసిక, వార్షిక డేటాను ఖచ్చితంగా నమోదు చేయాలని, అన్ని శాఖలు సమయానికి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని సూచించారు.

### ప్రజలతో అవుట్‌రీచ్ కార్యక్రమాలు

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక అవుట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి అందిన లబ్ధులను వివరించే కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత సమాచారం అందించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

RNI : APTEL/25/A0108 www.mahinewsindia.com epaper: https://epaper.mahinewsindia.com

# ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న అతికారి కృష్ణ



కడప/ నందలూరు. మహిన్యూస్. మార్చి:14 : జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ మహోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండలం జనసేన పార్టీ, గురివిగారి వాసు ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరపడం జరిగింది. ముఖ్య అతిధిగా రాజంపేట జనసేన పార్టీ పార్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ విచ్చేసి జన సైనికుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, జెండా ఆవిష్కరించడం జరిగింది. అలాగే పేటగడ్డ లో జనసేన నాయకులు తోట కేదార్నాథ్ బాబు ఆధ్వర్యంలో అతికారి క్రిష్ణ పేట్టగెడ యువత తో కలిసి కేక్ కట్ చేసి ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు బ్రేడ్ పండ్లు పంపిణీ కార్యక్రమము లో పాలుగొన్నారు. ఈ సందర్భంగా అతికారి క్రిష్ణ మాట్లాడుతూ సరిగ్గా 13 సంవత్సరాల క్రితం కొణిదల పవన్ కళ్యాణ్ అనే ఒక



యోధుని హృదయాంతరాళం నుండి పేద బడుగు బలహీన మైనారిటీ ప్రజల యొక్క అభ్యుదయం కోసం, వారి యొక్క హక్కుల కోసం ప్రశ్నించడానికి పుట్టిన పార్టీ జనసేన పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల అధినేత వెంకట రమణ, జనసేన సీనియర్ నాయకులు శివ గౌడ్ , అరుణ్ పాండే, టంగుటూరు ఈశ్వర్ , హోటల్ శివ, బన్నీ, ప్రతాప్, వాసు రెడ్డి, లేబాక ప్రవీణ్,నరహరి, మస్తాన్ రాయల్, శేఖర్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లకు మాత్రమే ఓటిపి ద్వారా గ్యాస్ ను సరఫరా చేయండి

## డీలర్లకు సబ్ కలెక్టర్ సూచన.



రాజంపేట/ కడపమహిన్యూస్. మార్చి:14: మార్చి 14, గ్యాస్ వినియోగదారులు ఇంటి వంట కోసం గ్యాస్ ను బుక్ చేసుకుంటే వారికి సకాలంలో ఓటీపీ ద్వారానే గ్యాస్ ను సరఫరా చేయాలని రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన గ్యాస్ డీలర్లకు సూచించారు. ఈరోజు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాజంపేట ప్రాంతంలోని గ్యాస్ డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమీక్షించారు. గ్యాస్ సరఫరా లో ఏవైనా అంతరాయాలు ఉన్నాయా అంటూ గ్యాస్ డీలర్లను అడిగి తెలుసుకున్నారు. దీంతో తమకు సకాలంలో గ్యాస్ వస్తుందని ఎలాంటి అంతరాయాలు లేవని తెలిపారు. అయితే సర్వర్ సమస్య ఉందని ఈ సమస్య వల్ల గ్యాస్ బుక్ చేసుకున్న వారికి ఓటీపీలు సక్రమంగా రావడంలేదని దీంతో గ్యాస్ డెలివరీ బాయిలు ఆ సిలిండర్ లను మళ్లీ వెనక్కి తీసుకు వస్తున్నారని సబ్ కలెక్టర్ దిష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్యాస్ ఏజెన్సీ వద్ద స్టాకు సంబంధించిన వివరాలు తెలియజేస్తూ ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు. తాను కూడా గ్యాస్ ఏజెన్సులను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని సూచించారు. ఈనెల 4వ తేదీ నుంచి హోటళ్లకు కమర్షియల్ సిలిండలను ప్రభుత్వం నిలిపి వేసిందని దీనిని దృష్టిలో పెట్టుకొని డొమెస్టిక్ పర్పస్ ఉన్నవారికి బుక్ చేసుకున్న వెంటనే సకాలంలో గ్యాస్ను సరఫరా చేసి సరఫరా లో అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాకాకుండా గ్యాస్ కు కృత్రిమ సమస్యను తీసుకొస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్వర్ సమస్యతో ఓటిపిలు సక్రమంగా రాకపోవడంతో బుక్ చేసుకున్న వారికి 45 రోజులు సమయం పడుతుందని గ్యాస్ డీలర్లు సబ్ కలెక్టర్ కి చెప్పారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని సబ్ కలెక్టర్ గ్యాస్ డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ డీలర్లు పి కృష్ణ యాదవ్ సింగన ప్రసాద్ పసుపులేటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన బస్సు సర్వీసులను ప్రారంభించిన చమర్తి



కడప జిల్లా/రాజంపేట మహి న్యూస్ మార్చి 14: రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఒంటిమిట్టలో గ్రామీణ ప్రాంతాలకు నూతన ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించారు. మారుమూల గ్రామాల ప్రజలు, విద్యార్థులు, మహిళలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మంటపం పల్లె వద్ద ఎక్స్ప్రెస్ బస్సులు ఆగకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, అధికారులతో మాట్లాడి అక్కడ స్టాపింగ్ ఏర్పాటు చేయించారు. దీనివల్ల సుమారు 6000 మందికి ప్రయోజనం చేకూరనుంది. కొత్తపల్లె, పెన్న పేరూరు వంటి పలు గ్రామాల ప్రజలు ఈ సౌకర్యం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చమర్తికి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# చించినాడ బ్రిడ్జి పై రాకపోకలు పూర్తిగా బంద్



రాజోలు, మహి న్యూస్, మార్చి 14: చించినాడ బ్రిడ్జి నిర్మాణ మరమ్మతులు జరుగుతున్నవి కావున బ్రిడ్జి పూర్తిగా నిలిపివేయడం జరుగుతుంది. కావున రాజోలు నియోజకవర్గం ప్రజలు సహకరించాలని పోలీసు వారు విజ్ఞప్తి చేస్తున్నారు. 14 రోజుల పాటు చించినాడ బ్రిడ్జి పై రాత్రి వేళల్లో రాకపోకలు నిలుపుదల చేసినట్లు మలికిపురం సబ్ ఇన్స్పెక్టర్ తెలిపారు. మల్కిపురం మండలం చించినాడ బ్రిడ్జి బేరింగ్ రీప్లేస్మెంట్ పనులకు గాను 14 రోజులపాటు రాత్రి 12 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు బ్రిడ్జిపై వాహనాలు నిలుపుదల చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15, 18, 21, 24, 27, 30 తేదీల లోనూ ఏప్రిల్ మాసంలో 2, 5, 8, 11, 16, 21, 26 తేదీలలో కూడా రాత్రి 12 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు వాహనాలు రాకపోకలు నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. కాబట్టి ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి జాతీయ రహదారులు భవనాల శాఖ బ్రిడ్జి బేరింగులు రీప్లేస్మెంట్ పనులకు సహకరించాలని జాయింట్ కలెక్టర్ నిశాంతి విజ్ఞప్తి చేశారు.

# ఇంజరంలో డెంగీ నివారణ చర్యలు



తాళ్ళరేవు (మహి న్యూస్ ) మార్చి 14: మండల పరిధిలోని ఇంజరం గ్రామపంచాయతీలో డెంగీ పాజిటివ్ కేస్ రావడంతో వైద్య ఆరోగ్య సిబ్బంది నివారణ చర్యలు చేపట్టారు. గాడిమొగ పీహెచ్సీ వైద్యులు ఈశ్వర్ నేతృత్వంలోని బృందం ఇంటింటికి వెళ్లి జ్వరాలు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించారు. డెంగీ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల నివారణకు పైరిత్రాన్ పిచికారి చేయించారు. కాకినాడ జిల్లా మలేరియా అసిస్టెంట్ అధికారి ప్రకాష్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులుసిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీ సచివాలయంలో 6వ జిల్లా కలెక్టర్ల సమావేశం

## రాష్ట్ర స్థాయిలో మైగ్రేషన్ పోర్టల్ ఏర్పాటుకు ఆదేశం

అమరావతి, మహిన్యూస్, మార్చి 14: అమరావతి వెలగపూడి సచివాలయంలో 6వ జిల్లా కలెక్టర్ల సమావేశం తొలి రోజు కార్యక్రమం నిర్వహించారు. కోనసీమ జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షత వహించారు. కోనసీమ జిల్లాలో వలస కార్మికుల సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ ముఖ్యమంత్రికి వలసలపై చేపట్టిన చర్యలను వివరించారు. 2024 ఆగస్టు నుంచి మిడిల్ ఈస్ట్ మరియు ఆసియా దేశాలకు వెళ్లిన కోనసీమ వాసుల సమస్యలపై ఫిర్యాదులు రావడంతో జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. కేవలం 40 రోజుల్లోనే 12 కేసులు నమోదవడంతో విదేశాలకు వెళ్లిన వారి వివరాలను కుటుంబ సభ్యుల ద్వారా సేకరించారు. హైదరాబాద్‌లోని ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ (పీఓఈ) కార్యాలయం సహకారంతో పాస్‌పోర్ట్ డేటా విశ్లేషణ చేపట్టారు. 2017--2024 మధ్య ప్రతి సంవత్సరం కోనసీమ నుంచి సుమారు 3,000 నుంచి 4,000 మంది మిడిల్ ఈస్ట్ దేశాలకు వలస వెళ్తున్నట్లు గుర్తించారు. 2023--24లో వలసలు పెరిగి సుమారు 14,000 మంది విదేశాలకు వెళ్లినట్లు డేటా వెల్లడించింది. వలస వెళ్లిన వారిలో ఎక్కువ మంది హౌస్‌కీపింగ్, కుక్, సెక్యూరిటీ గార్డ్, డ్రైవర్, కార్పెంటర్, లేబర్ వంటి పనుల్లో



ఉన్నారు. వీరిలో సుమారు 40శాతం మంది కువైట్‌కు, 10--15శాతం మంది ఒమన్, ఖతర్ దేశాలకు వెళ్తున్నారు. గుర్తింపు లేని ఏజెంట్ల ద్వారా సరైన సమాచారం లేకుండా విదేశాలకు వెళ్తున్నట్లు సర్వేలో బయటపడింది. ఈ సమస్యల పరిష్కారానికి 2025 మార్చిలో కలెక్టరేట్‌లో "కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్" ఏర్పాటు చేశారు. ఐదుగురు సభ్యులతో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి విదేశాలకు వెళ్లే వారికి అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటివరకు హెల్ప్ డెస్క్‌కు 265 కేసులు నమోదయ్యాయి. హెల్ప్‌లైన్ 1800-425-0488 ద్వారా ప్రతిరోజూ ఫిర్యాదులు అందుతున్నాయి. ఇప్పటివరకు 87 మందిని విదేశాల నుంచి భారత్‌కు తిరిగి తీసుకువచ్చారు. ఇజ్రాయిల్‌లో మరణించిన ఇద్దరి కుటుంబాలకు ఇన్సూరెన్స్ కింద రూ. 25 లక్షల పరిహారం అందించారు. ఉద్యోగ మోసాలకు



సంబంధించిన 41 విచారణలు నిర్వహించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు వీడియో రూపొందించి సినిమా థియేటర్లలో ప్రదర్శిస్తున్నారు. కోనసీమలో అమలు చేస్తున్న ఈ నమూనాను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర స్థాయిలో మైగ్రేషన్ పోర్టల్ ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో ఇలాంటి కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

# పౌరాణిక సాంఘిక జానపద విభాగాల్లో ఏకపత్ర పోటీలు

## శోభిత వర్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చల్లగాలి

రాజమహేంద్రవరం రూరల్, మార్చి 14 మహి న్యూస్): శోభిత వర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ చల్లగాలి శోభిత వర్మ స్మారక పౌరాణిక సాంఘిక జానపద నాటక విభాగాల్లో ఏకపాత్ర పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ ఇంద్రజాలికుడు డాక్టర్ చల్లగాలి శ్రీనివాస్ వర్మ తెలిపారు ప్రతి కళాకారుడు పద్యములతో గాని పద్యములు లేకుండా గాని ఏకపాత్ర నిర్వహించవచ్చు ప్రతి ఏకపాత్రకు 12 నుంచి 15 నిమిషాలు సమయం మాత్రమే ఇవ్వబడుతుంది పాల్గొనే కళాకారుడు రూ 300 ఎంట్రీ ఫీజుగా 94930 76696 ఫోన్ పే ద్వారా చెల్లించాలన్నారు ప్రతి కళాకారుడు తాను చేయబోయే ఏకపాత్రను వీడియో తీసి 94930 76696. 98496 88759 నంబర్లకు వాట్సప్ ద్వారా పంపించాలని డాక్టర్ వర్మ తెలిపారు పాల్గొనే కళాకారుడు హార్మోనియం డ్రస్సు మేకప్ తానే ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు నిర్వాహకులు హార్మోనియం మైకు సాధారణ లైటింగ్ ఏర్పాటు చేస్తారని డాక్టర్ వర్మ తెలిపారు మొదటి బహుమతిగా రూ 4 వేలు ద్వితీయ బహుమతిగా రూ 3వేలు తృతీయ బహుమతిగా రూ 2వేలు ప్రోత్సాహక బహుమతిగా రూ 500 చొప్పున ఇద్దరికీ అందించబడునన్నారు పాల్గొనే కళాకారుడు ఈనెల 25వ తేదీలోపు ఎంట్రీ ఫీజుతో దరఖాస్తు చేసుకోవాలని



కోరారు స్క్రూటినీ ద్వారా ఎంపిక కాబడిన కళాకారులు మాత్రమే పోటీలో పాల్గొనుటకు అర్హులని వర్మ తెలిపారు శోభిత వర్మ కళాకారుల సేవా సంఘం తొలి వార్షికోత్సవం సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు వచ్చే నెల ఆరో తేదీన రాజమహేంద్రవరం జ్ఞాన సరస్వతి ఘాట్ వద్ద ఈ పోటీ నిర్వహిస్తామని తెలిపారు వీటితోపాటు ఇంద్రజాలం కూచిపూడి నృత్యాలు విభిన్న కళారూపాల ప్రదర్శనలు జరుగుతాయన్నారు అలాగే సాయంత్రం నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు జాతీయస్థాయి కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు న్యాయ నిర్ణయం ఇతర అంశాలపై నిర్వహకులదే తుది నిర్ణయం అని డాక్టర్ వర్మ తెలిపారు

# మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన కూటమి నాయకులకు కృతజ్ఞతలు

## ఏఎంసీ చైర్మన్ కేతా వెంకటలక్ష్మిశ్రీనివాస్

రాజోలు, మహి న్యూస్, మార్చి 14: మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయటానికి కృషి చేసిన కూటమి నాయకులకు ఏఎంసీ చైర్మన్ కేతా వెంకటలక్ష్మిశ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేసారు. తాటిపాక గ్రామంలో వెంకటలక్ష్మి స్వగృహం వద్ద జరిగిన సమావేశంలో ఏఎంసీ చైర్మన్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ నాకు చైర్మన్ పదవి రావడానికి సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సానా సతీష్ సుజయ్ కృష్ణ రంగారావు గంటి హరీష మధు కింజరపు అచ్చయ్య నాయుడు వాసంశెట్టి సుభాష్ రెడ్డి సుబ్రమణ్యం నియోజకవర్గం దేవ వరప్రసాద్ ముద్దుల సాయి గంధం పలమరాజు గొల్లపల్లి అమూల్య





రాజోలు నియోజకవర్గం కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని కార్యకర్తలకు ఏ ఇబ్బంది వచ్చినా తన వంతు సహకారం చేస్తానని కష్టపడి పనిచేసిన నాయకులకు న్యాయం జరిగే వరకూ అవసరమైతే పోరాటం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, రాష్ట్ర నాటకాడమీ డైరెక్టర్ బందెల పద్మ, రాష్ట్ర సర్పంచ్ ల సమాఖ్య ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన హెలైనా, చాగంటి స్వామి, రాజోలు సొసైటీ అధ్యక్షులు కసుకుర్తి త్రినాధ స్వామి, జిల్లా అధికార ప్రతినిధి అడబాల యుగంధర్, ముప్పర్తి నాని, సాగి పాపయ్య రాజు,ఏరియా హాస్పిటల్ డైరెక్టర్ మట్టపర్తి లక్ష్మి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు చెల్లింగి జాంబవతి, రాజోలు మండల మాజీ వైస్ ఎంపీపీ అడబాల చంటి, బి సి నాయకులు అయినవిల్లి సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షులు గాలి దేవర వెంకన్నబాబు, నీటి సంఘం అధ్యక్షులు ఎనుముల బుజ్జి, నియోజకవర్గం ఐటీడీపి అధ్యక్షులు పిండి సత్యనారాయణ, ఎనుముల శ్రీధర్, చెల్లింగి లీలమోహన్ శ్రీనివాస్, క్లస్టర్ 8 ఇంచార్జి కడలి మోహన్, క్లస్టర్ 9 ఇంచార్జి కడలి నారాయణ మూర్తి, మామిడిశెట్టి నాగరాజు కౌరు శ్రీనివాస్, నియోజకవర్గం బి.సి.సెల్ కన్వీనర్ బొక్క గోవిందు, బత్తిన గంగాధరం, కడలి వెంకటరత్నం, కొల్లు రామకృష్ణ, ఉల్లంపర్తి భాస్కరరావు, అంగాడి ఏసుబాబు, బొక్క పృథ్వి, దొంగ నాగార్జున యాంత్రా దొరబాబు, అడబాల విజయ్, ముత్యాల శ్రీనివాస్, అడబాల సత్య రమేష్, సొసైటీ అధ్యక్షులు కడలి శ్రీనేతు కొండ, కత్రెరెడ్డి సత్యనారాయణ, మార్గాన్ని అన్నవరం, చెల్లుబోయిన శ్రీనివాస్, కోడెల్ల అజయ్, భూపతిరాజు సత్తిబాబు రాజు, పితాని సూరిబాబు, మార్టిన్ రాంబాబు, కడలి శ్రీనివాస్, కడలి నాని తదితరులు పాల్గొన్నారు.

# అయ్యవారిపేట-శ్రీకూర్మం మధ్య కొత్త రోడ్డు...

## దశాబ్దాల కల నెరవేర్చిన ఎమ్మెల్యే శంకర్



శ్రీకాకులం, మహి న్యూస్, మార్చి 14 : శ్రీకూర్మం పంచాయతీ పరిధిలో గార మండలానికి చెందిన అయ్యవారిపేట నుండి రాళ్లవానిపేట మీదుగా దల్లం చెరువు గట్టు దారి ద్వారా శ్రీకూర్మం వరకు కొత్త రహదారి ఏర్పాటుతో స్థానిక ప్రజల దశాబ్దాల కల నెరవేరింది. దాదాపు ఐదు కిలోమీటర్ల పొడవున నిర్మితమైన ఈ మార్గం గ్రామాల మధ్య రాకపోకలను మరింత సులభతరం చేసింది. గతంలో అయ్యవారిపేట నుండి శ్రీకూర్మం చేరుకోవాలంటే ప్రజలు సుమారు 12 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వచ్చేది. అలాగే రాల్లవానిపేట నుండి శ్రీకూర్మం వెళ్లాలంటే దాదాపు 10 కిలోమీటర్లు చుట్టూ తిరగాల్సి ఉండేది. అయితే ప్రస్తుతం ఈ కొత్త దారితో కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలోనే ప్రజలు సులభంగా రాకపోకలు సాగించగలుగుతున్నారు. దాదాపు 50 నుంచి 70 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో కాలినడక దారి, నాటు బళ్ల దారి మాత్రమే ఉండేదని స్థానికులు తెలిపారు. కాలక్రమేణా దట్టమైన బదులు చెట్లు, డొంకలు పెరిగిపోవడంతో ఆ మార్గం పూర్తిగా మూసుకుపోయింది. ఇటీవల ఈ రహదారికి ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా అనుమతి లభించగా, పనులు ప్రారంభించడంలో ఆలస్యం కావడంతో ప్రజల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే స్వంత నిధులతో యంత్రాలను ఏర్పాటు చేసి రహదారి పనులు ప్రారంభించారు. దీంతో ప్రస్తుతం వందలాది కుటుంబాలు, వేలాది మంది ప్రజలు ఈ మార్గాన్ని ఉపయోగించుకుంటూ ప్రయాణ సౌకర్యాన్ని పొందుతున్నారు. ఈ రహదారి ఏర్పాటుతో పరిసర గ్రామాల మధ్య అనుసంధానం మెరుగుపడిందని, ఇది చారిత్రాత్మక ఘట్టమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇలాంటి ప్రజాప్రయోజన పనులను ముందుకు తీసుకురావడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ రహదారిని బీటీ రోడ్డుగా, అంటే తారు రోడ్డుగా అభివృద్ధి చేసి ప్రజలకు మరింత సౌకర్యం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే తారు రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామస్తులు తదితరులు హాజరయ్యారు.

# పదో తరగతి విద్యార్థులకు కలెక్టర్ శుభాకాంక్షలు

శ్రీకాకుళం, మహి న్యూస్, మార్చి 14: ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, ప్రశాంత చిత్తంతో పరీక్షలు రాయాలని ఆయన ఆకాంక్షించారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. పదేళ్ల విద్యా ప్రస్థానంలో పదో తరగతి పరీక్షలు అత్యంత కీలకమైనవని, ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై, క్రమశిక్షణతో చదివి, మంచి మార్కులు సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలవాలని అని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, కేంద్రాల వద్ద మంచినీరు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. విద్యార్థులు గడువు సమయాని కంటే ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

# పదవ తరగతి పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవి బాబు

శ్రీకాకుళం, మహి న్యూస్, మార్చి 14: మార్చి 16 నుండి ఏప్రిల్ 1 వరకు జరగబోవు 10వ తరగతి పరీక్షలు నిర్వహణకు తగు ఏర్పాట్లపై స్థానిక విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డి.ఇ.ఓ. ఎ. రవి బాబు మాట్లాడుతూ 2026 విద్యా సంవత్సరానికి గాను పదో తరగతి పరీక్షలను 145 పరీక్ష కేంద్రాలను ఐడెంటిఫై చేసి నిర్వహించడం జరుగుతుందనీ, ఇందుకు సంబంధించి 28 598 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9 గంటల 30 నిమిషముల నుండి మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషములు వరకు జరుగుతాయని తెలిపారు. ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ వారు పదవ తరగతి పరీక్షలకు సంబంధించి వివిధ శాఖలకు పరీక్షలు సజావుగా నిర్వహించడానికి గాను తగు ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వ వెసులబాటు టైము 30 నిమిషములు ఇచ్చినప్పటికీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పరీక్షలను దృష్టిలో పెట్టుకొని సకాలంలో పరీక్షా కేంద్రాలకు అరగంట ముందుగా హాజరయ్యే విధంగా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ వారు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించారని, పరీక్షా కేంద్రాల్లో వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూడదని అటువంటివి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబడువని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఉంటుందని, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఎటువంటి బుక్స్ మరియు స్లిప్పులు వంటివి తీసుకురాకూడదని తెలియజేశారు. ఇందుకు సంబంధించి 145 పరీక్ష కేంద్రాల్లో 145 మంది చీఫ్ సూపరింటెండెంట్ లను, 145 మంది డిపార్టుమెంటు అధికారులను నియమించినట్లు తెలిపారు మరియు ఏడు సిటింగ్ స్వేడులను ఏర్పాటు చేసినట్లు చేసినట్లు ఓపెన్ విద్యార్థులకు రెండు సిట్టింగ్ స్వేడ్లను నియమించినట్లు తెలిపారు. 145 పరీక్ష కేంద్రాల్లో 8 కేంద్రాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు అందువలన విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడవని అన్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతాయని తెలియజేశారు. ఈ సమావేశంలో జి. చంద్రభూషణ్, అసిస్టెంట్ కమిషనర్ ప్రభుత్వ పరీక్షలు పాల్గొన్నారు.

# నార్కోటిక్స్ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

**శ్రీకాకుళం, మహి న్యూస్, మార్చి 14 : నార్కోటిక్స్ మాదక ద్రవ్యాలు మత్తుమందులు నిర్మూలన లక్ష్యంగా జిల్లాలో వివిధ దాడులలో దొరికిన మాదక ద్రవ్యాలను నిల్వ చేయుటకు నూతన భవన నిర్మాణం కొరకు జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ మరియు ఫస్ట్ ఎ .డి. జె. కోర్టు న్యాయమూర్తి, స్థల పరిశీలన చేసారు. దీనికోసం స్థానిక సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం ప్రక్కన ఉన్న ఖాళీ స్థలంలో నాలుగు సెంట్లు విస్తీర్ణంలో భవన నిర్మాణం కొరకు కొలతలు వేయించి భవన నిర్మాణం నకు తగు ఆదేశాలు సూచనలను సంబంధిత అధికారులకు ఇచ్చారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఫస్ట్ ఎ.డి .జె. కోర్టు న్యాయమూర్తి పి. భాస్కరరావు, కోర్టు సూపరిండెంట్లు చంద్రశేఖరరావు, శ్రీనివాసరావు, ఆర్ . అండ్.బి.,డి.ఇ.ఇ. ధనుంజయ, తహసిల్దార్ గణపతిరావు, రెవెన్యూ మరియు పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.**

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPADIST, A.PPRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com